ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 శుక్రవారం 7 నవంబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

### రూ. 49,456 కోట్ల లాభాలను నమోదు చేసిన పీఎస్‌బీలు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ప్రభుత్వ రంగ బ్యాం కులు(పీఎస్‌బీ) రికార్డు స్థాయిలో లాభాలను సాధించాయి. మొత్తం 12 పీఎస్‌బీల్లో రెండు మాత్రమే క్షీణతను చూశాయి. స్టాక్ ఎక్స్ఛేంజీల ప్రకారం, సమీక్షించిన త్రైమాసికంలో పీఎస్‌బీలు రూ. 49,456 కోట్ల లాభాలను నమోదు చేశాయి. ఇది గతేడాది సెప్టెంబర్ త్రైమాసికంలో వెల్లడించిన లాభాల కంటే 9 శాతం ఎక్కువ. గతేడాది ఇదే సమయంలో 12 పీఎస్‌బీలు రూ. 45,547 కోట్ల లాభాలను ఆర్జించాయి. మొత్తం లాభాల్లో మార్కెట్ లీడర్ ఎస్‌బీఐ రూ. 20,160 కోట్ల లాభాలను నమోదు చేసింది. ఇది గతేడాది కంటే 10 శాతం ఎక్కువ.



# నిర్లక్ష్యం వద్దు

ప్రతిష్టాత్మకమనే విషయం మరువద్దు: సీఎం రేవంత్

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పార్టీకి, ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకమనే విషయం మరువద్దు

మంత్రులు, పార్టీ నేతలతో భేటీలో సీఎం

ప్రతి ఓటరునూ కలవాలి.. నెరవేర్చిన హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బీఆర్ఎస్, బీజేపీ అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచన..

మంత్రులతో విడివిడిగా సమావేశమై మాట్లాడిన రేవంత్‌రెడ్డి

హైదరాబాద్

రాష్ట్రంలో ప్రజలందరి దృష్టి జూబ్లీహిల్స్ ఉపఎన్నికపైనే ఉందని.. అందువల్ల ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రులు, పార్టీ నాయకులకు స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్‌లోని తన అధికారిక నివాసానికి సమీపంలో గురువారం కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ సమక్షంలో సీఎం రేవంత్ అందుబాటులో ఉన్న మంత్రులు, ఆయా డివిజన్లకు ఇన్‌చార్జిలుగా ఉన్న నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉపఎన్నిక కాంగ్రెస్‌కు, ప్రభుత్వానికి ఎంతో ప్రతిష్టాత్మకమనే విషయాన్ని మరువద్దని మంత్రులు, నేతలను సున్నితంగా హెచ్చరించినట్లు సమాచారం. బీఆర్ఎస్, బీజేపీ చేస్తున్న అసత్య ఆరోపణలను గట్టిగా తిప్పికొట్టాలని ఆయన సూచించారు. అధికారంలోకి వచ్చిన 20 నెలల కాలంలోనే ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్న విషయాన్ని ప్రజలకు వివరించాలని సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులు, పార్టీ నేతలకు చెప్పారు. ఈ రెండు నెలల్లో ప్రభుత్వం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి రూ. 200 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. అధికారంలోకి వస్తే రూ. 400 కోట్లను కేటాయించడంతో పాటు 4 వేల డబుల్ బెడ్రూం ఇళ్లను నిర్మిస్తామన్న హామీ ఇచ్చామని.. ఇదే విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. నిరుద్యోగులకు ఇచ్చిన ఉద్యోగాలు, సన్న బియ్యం పంపిణీ నుంచి రుణమాఫీ, మహిళా సంఘాల సభ్యులను కోటీశ్వరులను చేసే పథకానికి శ్రీకారం చుట్టడం వంటి పథకాలను వివరించి చెప్పాలన్నారు. ఉపఎన్నిక సర్వేలన్నీ కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నాయని.. ఘన విజయం సాధిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నిఘా వర్గాల నివేదికలతో - మిగతా 2లో



## ఒక తరం భవితను నాశనం చేశారు

- 15 ఏళ్ల ఆటవిక పాలనలో.. ఎన్ని ఎక్స్‌ప్రెస్‌వేలు నిర్మించారు?.. జీరో
- కోసి నదిపై ఎన్ని వంతెనలు నిర్మించారు?.. జీరో
- ఎన్ని పర్యాటక సర్క్యూట్‌లు అభివృద్ధి చేశారు?.. జీరో
- ఐఐటీ, ఐఐఎం కూడా జీరో'.. ఒక తరం భవిష్యత్తును ఆర్జేడీ నేతలు బుగ్గిపాలు చేశారు



## ఛత్తీస్‌గఢ్‌లో ఒకే రైల్వే ట్రాక్‌పై మూడు రైళ్లు!

- బిలాస్‌పూర్‌లో ఒకే ట్రాక్‌పైకి వచ్చిన రైళ్లు
- ఒక ప్యాసింజర్ రైలు, రెండు గూడ్స్ రైలు
- అప్రమత్తమై ఆపేసిన ప్యాసింజర్ రైలు లోకోపైలట్

# పత్తి కొనుగోళ్లపై నీలినీడలు



- సీసీఐ కొత్త నిబంధనలను వ్యతిరేకిస్తున్న జిన్నింగ్ మిల్లర్లు
- కపాస్ కిసాన్ యాప్‌ను తప్పనిసరి చేసిన సీసీఐ
- మిల్లుల విభజనను ఉపసంహరించుకోవాలని డిమాండ్
- లేదంటే మిల్లులను నిరవధికంగా మూసివేస్తామని హెచ్చరిక
- మిల్లర్లను సముదాయిస్తున్న మంత్రి తుమ్మల

హైదరాబాద్

రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. దేశవ్యాప్తంగా పత్తి కొనుగోళ్లలో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) అమల్లోకి తెచ్చిన కొత్త నిబంధనలు జిన్నింగ్ మిల్లుల యజమానులకు రుచించడం లేదు. రైతుల నుంచి తక్కువ ధరకు పత్తిని కొనుగోలు చేసి, మద్దతు ధరకు సీసీఐ నోటిపై చేసిన జిన్నింగ్ మిల్లుల్లో విక్రయించే పద్ధతి గత సంవత్సరం వరకు సాగింది. రాష్ట్రంలో గత సంవత్సరం వానాకాలం సీజన్‌లో 25 లక్షల మంది రైతులు సుమారు 43 లక్షల ఎకరాల్లో పత్తిని సాగుచేస్తే, సీసీఐ మద్దతు ధరకు కొనుగోలు చేసిన పత్తి 21 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, దాన్ని విక్రయించిన రైతులు 9 లక్షల మంది మాత్రమే. రైతుల ఆధార్ కార్డులు, పట్టాదార్ పాస్ పుస్తకాల జిరాక్స్‌లను ముందుగానే తీసుకొని తక్కువ ధరకు పత్తిని - మిగతా 2లో

### రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు ఒక మహిళ స్వేచ్ఛగా ఆయనను ప్రశ్నించింది



- మీరు కుళాయి ఏర్పాటు చేయిస్తానని హామీ నెరవేర్చలేదని మహిళ నిలదీసిందని గుర్తు చేసుకున్న ప్రియాంక

# మరో డిప్యూటీ సీఎం

- బీసీ నేతను ఉప ముఖ్యమంత్రి చేసే యోచనలో కాంగ్రెస్
- టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్‌కు అవకాశం?
- అదే జరిగితే టీపీసీసీకి కొత్త అధ్యక్షుడు
- మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణకూ అవకాశాలు
- స్థానిక ఎన్నికల తర్వాత ముహూర్తం
- ప్రమాదంలో పలువురి మంత్రి పదవులు
- అజారుద్దీన్ బాటలో చోటు కోసం
- సీనియర్ నేతల యత్నాలు



హైదరాబాద్

తెలంగాణలోని బీసీలను తమ ఓటు బ్యాంకుగా మలుచుకునే ప్రయత్నాల్లో ఉన్న కాంగ్రెస్ అధిష్ఠానం.. ఆ వర్గానికి చెందిన నేతను డిప్యూటీ సీఎం చేయనుందా? స్థానిక ఎన్నికల తర్వాత మంత్రుల శాఖల్లో సమూల మార్పులు చోటు చేసుకోనున్నాయా? మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణకూ చాన్స్ ఉందా? కొందరు మంత్రుల స్థానే కొత్త ముఖాలను తీసుకునే అవకాశం ఉందా?.. కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో ప్రస్తుతం జోరుగా సాగుతున్న చర్చ ఇది. అయితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు, ఆ తర్వాత జరిగే స్థానిక ఎన్నికల్లో మంత్రుల పనితీరును బట్టి పునర్ వ్యవస్థీకరణపై అధిష్ఠానం నిర్ణయాలు ఉంటాయని అంటున్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ నమూనాను ప్రచారాస్త్రంగా చేసుకోవాలని నిర్ణయించిన కాంగ్రెస్ అధిష్ఠానం.. విధానపరమైన అంశాలను తెలంగాణలో అమలు చేస్తూ వస్తోంది. జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలను పార్టీ ఓటు బ్యాంకుగా మలుచుకునే ప్రయత్నాల్లో భాగంగా బీసీ రిజర్వేషన్ అంశాన్ని తెరపైకి తెచ్చింది. అధిష్ఠానం ఆదేశాల మేరకు కులగణన చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం.. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లులను ఆమోదించింది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం చట్టపరంగా, న్యాయపరంగా ప్రయత్నించింది. వీటితోపాటు బీసీ వర్గానికి చెందిన నేతకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చి ఆ వర్గానికి మరింత దగ్గరవ్వాలనే ఆలోచనలో కాంగ్రెస్ అధిష్ఠానం ఉందని - మిగతా 2లో

# ఎమ్మెల్యేల అనర్హతపై మలివిడత విచారణ

## నేడు మరో ఇద్దరు ఎమ్మెల్యేల క్రాస్ ఎగ్జామినేషన్

హైదరాబాద్

బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మొత్తం 10 మంది ఎమ్మెల్యేలలో మరో నలుగురు ఎమ్మెల్యేల విచారణను అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గురువారం తన చాంబర్‌లో ప్రారంభించారు. ఈ విచారణకు ప్రతివాదులుగా ఉన్న ఎమ్మెల్యేలు తెల్లం వెంకటరావు, డాక్టర్ సంజయ్‌తోపాటు పిటిషనర్లుగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద్, జి. జగదీశ్‌రెడ్డి హాజరయ్యారు. తెల్లం వెంకటరావు, డాక్టర్ సంజయ్ తరఫు న్యాయవాదులు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. ఉదయం 11 గంటలకు తొలుత ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుపై దాఖలు చేసిన పిటిషన్‌పై - మిగతా 2లో



# మృత్యు రహదారులు నిర్లక్ష్యం ఎవరిది? బలయ్యేది ఎవరు








**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 06( ప్రభాత సూర్య):** ఒక్క క్షణం నిర్లక్ష్యం ఎందరో జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్నాయి, ఎన్నో కుటుంబాలను అంధకారంలోకి నేడుతున్నాయి .. ఎంతో మంది కన్నవారికి కడుపుకోతను మిగిలిస్తున్నాయి.. సంతోషంగా ప్రారంభమైన ఎన్నో ప్రయాణాలు నేడు శవయాత్రలుగా మారుతున్నాయి.. మన రహదారులు ప్రయాణ మార్గాలుగా కాకుండా, రక్తం మరిగిన మృత్యుశాలలుగా మారిపోయాయి. ఇటీవల జరుగుతున్న ఘోర రోడ్డు ప్రమాదాలు మనుషుల నిర్లక్ష్యానికి, వ్యవస్థల వైఫల్యానికి నిదర్శనాలుగా మారాయి "ప్రాణం ఒక్కటే దానికి ప్రత్యామ్నాయం లేదు" అనే సత్యాన్ని మరిచిపోయిన మనిషి నిర్లక్ష్యమే, నేటి రహదారులపై "మరణ శాసనాలు" రాస్తోంది.. చావుకూడా భయపడే విషాదాలు! తాజాగా జరిగిన కర్నూలు మరియు చేవెళ్ల బస్సు ప్రమాదాలు సమాజం మనసునే కుదిపేశాయి. తప్పు ఎవరిదైనా, ఫలితాలు మాత్రం భయానకంగా ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపాయి. చేవెళ్ల ఘోరం: రాంగ్ సైడ్‌లో మృత్యురథం! చేవెళ్ల మీర్జాగూడ వద్ద రాంగ్ సైడ్‌లో దూసుకొచ్చిన అధిక లోడుతో ఉన్న కంకర లారీ ఒక ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. ఒక్క క్షణంలోనే 20 మందికి పైగా ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి వాటిలో మూడు నెలల పసికందు కూడా ఉంది! గతంలో ఈ లారీపై అనేక ఉల్లంఘనలు నమోదైనా చర్యలు తీసుకోకపోవడం, చెక్‌పోస్టుల్లో అవినీతి, నిర్లక్ష్యం నియంత్రణ వ్యవస్థల అసమర్ధత ఈ ఘోరానికి మూల కారణాలుగా నిలిచాయి. కర్నూలు అగ్నిగోళం: అతివేగం, మద్యం నింపిన విషాదం కర్నూలు జాతీయ రహదారిపై మద్యం సేవించి బైక్ నడిపిన యువకులు డివైడర్‌ను ఢీకొట్టి రోడ్డుపై పడగా, దానిని గమనించని స్లీపర్ బస్సు బైక్ పైకి దూసుకెళ్లింది. క్షణాల్లోనే బస్సు అగ్నిగోళమై 19 మంది సజీవ దహనం అయ్యారు. మద్యం మత్తు, అతివేగం ఈ రెండు నిర్లక్ష్యాలే ఎన్నో కుటుంబాల భవిష్యత్తును అంధకారం చేశాయి.. గణాంకాలు చెబుతున్న మృత్యు వాస్తవాలు భారతదేశంలో ప్రతి సంవత్సరం 1.6 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారు.అంటే ప్రతి మూడు నిమిషాలకు ఒక ప్రాణం రోడ్డు మీద తుడిచిపెట్టుకుపోతోంది.ఇందులో 70 మంది యువతే (18 45 ఏళ్లు) ఉంటున్నారు ఇది దేశ భవిష్యత్తను ప్రశ్నార్థకంగా మారుస్తుంది.. ఈ నిర్లక్ష్యం ఎవరిది? ప్రమాదాలకు కారణం ఒక్క డ్రైవర్ మాత్రమే కాదు వ్యవస్థాగత లోపాలు , వ్యక్తిగత నిర్లక్ష్యం , రోడ్ల దుస్థితి అన్నీ వీటికి కారణాలుగా ఉన్నాయి వ్యవస్థాగత వైఫల్యాలు చెక్‌పోస్టులు నియంత్రణ కేంద్రాలుగా కాకుండా వసూళ్ల కేంద్రాలుగా మారాయి. నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై చర్యలు తీసుకోలేకపోవడం.బస్సుల ఫిట్‌నెస్ తనిఖీలు సక్రమంగా జరగకపోవడం .ప్రభుత్వ బస్సులే పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వంటివి వ్యక్తిగత నిర్లక్ష్యం మద్యం సేవించి వాహనాలు నడపడం ఇది సామూహిక హత్యాయత్నం వంటిది. అతివేగం, నిద్రలేమి, మొబైల్ ఫోన్ వినియోగం ఇవి కూడా చాలా ప్రమాదాలకు కారణం హెల్మెట్, సీట్‌బెల్ట్ లేకుండా ప్రయాణించడం, వేగ పరిమితులు లెక్కచేయకపోవడం వంటివి, రోడ్ల నాణ్యత లోపాలు గుంతలు, తప్పు డిజైన్‌లు, సరైన లైటింగ్ లేకపోవడం, హెచ్చరిక బోర్డులు లేకపోవడం ఇవన్నీ కూడా ప్రమాదాలకు కారణం అవుతున్నాయి పరిష్కార మార్గాలు ఇది ఏ ఒక్కరి బాధ్యత కాదు ప్రతి పౌరుడి బాధ్యత. ప్రభుత్వాలు ప్రమాదాలు జరిగాక నష్ట పరిహారం ఇచ్చి చేతులు దులుపుకోవడం కదా ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలి.. రోడ్ల మరమ్మతులు, సిగ్నలింగ్ వ్యవస్థలు, ఆటో ఫైన్ కెమెరాలు ఏర్పాటు చేయాలి చెక్‌పోస్టు అవినీతిపై కఠిన చర్యలు తీసుకోవాలి.వాహనాల ఫిట్‌నెస్ తనిఖీలను నిరంతరం చేయాలి. డ్రైవర్లు మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదు. రాంగ్‌సైడ్, ఓవర్‌లోడ్ డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలి. ప్రతి ప్రయాణం ముందు వాహనం స్థితిని చెక్ చేయాలి. హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి.ట్రాఫిక్ రూల్స్ పాటించాలి.మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదు. నిర్లక్ష్య డ్రైవింగ్ గమనిస్తే ఫిర్యాదు చేయాలి వాహనాన్ని నడిపేది యంత్రం కాదు మనిషి అని గుర్తుంచుకోవాలి, ఆ మనిషి బాధ్యతతో, మానవత్వంతో వ్యవహరిస్తేనే రోడ్లు ప్రయాణాలు సురక్షితమవుతాయి. వేగం కన్నా ప్రాణం మిన్న, జాగ్రత్తగా వాహనాలను నడిపించండి, అజాగ్రత్తతో వ్యవహరించి మరొకరి జీవితాన్ని మరణ గమ్యంగా మార్చకండి.. ఒకరి నిర్లక్ష్యం ఇంకొకరికి జీవితకాల శిక్ష కావొద్దు ..

# ఫతేనగర్‌లో వైభవంగా శ్రీ సంతోషిమాత, అయ్యప్ప స్వామి పునఃప్రతిష్ఠ

**ఉత్సవ ఊరేగింపు, స్వంత ఖర్చుతో**
**మహోత్సవాన్ని ఘనతపరిచిన దాత కంచి మహేందర్**

**బాలానగర్, నవంబర్ 06 (ప్రభాత సూర్య) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ పైప్‌లైన్ రోడ్ పరిధిలోని శ్రీ శ్రీ సంతోషిమాత, అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న జీర్ణోద్ధారణ పునఃప్రతిష్ఠ మహోత్సవాలు భాగంగా బుధవారం సాయంత్రం దేవతల అలంకార రథయాత్ర ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి దాతగా, నిర్వాహకుడిగా వ్యవహరిస్తున్న కంచి మహేందర్ స్వయంగా అన్ని ఏర్పాట్లను తానే భరించడం విశేషం. భక్తుల సౌకర్యం కోసం బాధ్యతను తీసుకుని ఏ విషయంలోనూ రాజీ పడకపోవడం స్థానికంగా ప్రశంసల పర్వాన్ని తెచ్చింది. డప్పులు, భజన బృందాలు, మేళ తాళ ధ్వనులతో కూడిన ఈ పర్యటనలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అయ్యప్ప స్వామికు ప్రత్యేక పూజలు చేశారు. రథంపై వివిధ అలంకార విరాజనలు భక్తులను ఆకట్టుకున్నాయి. వీధి వీధి భక్తులతో కిక్కిరిసిపోయింది. దేవాలయం అభివృద్ధి కోసం ఎలాంటి సహాయం అవసరమైనా ముందుండే మహేందర్ పట్ల స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ఈ సేవా కార్యక్రమం చేయడం ఆనందంగా ఉంది భావోద్వేగంగా గుర్తైన కంచి మహేందర్ జీర్ణోద్ధారణ పనులు పూర్తయ్యాక పునఃప్రతిష్ఠ కార్యక్రమాలు కూడా మరింత వైభవంగా చేయనున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. భక్తి, సేవ, సనాతన సంప్రదాయాల సమ్మేళనంగా సాగిన ఈ పునఃప్రతిష్ఠ మహోత్సవ ఊరేగింపు ఫతేనగర్‌కు కొత్త ఊపునిచ్చింది. భక్తి కార్యక్రమాలలో ముందుండి ఇలాంటి



సేవలు అందిస్తున్న దాత కంచి మహేందర్ సేవా తపస్ఫూర్తి ఎప్పటికీ నిలిచిపోతుంది.

# డ్రైనేజ్ కాలువను శుభ్రం చేయించిన మున్సిపల్ కమిషనర్

**చౌటుప్పల్.నవంబర్ 06. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గాంధీ పార్క్ నుండి సర్వీస్ రోడ్ లోని మురుగునీటి కాలువలను మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామ్ రెడ్డి మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించారు. చౌటుప్పల్ పట్టణం నందు పురాతనమైనదిగా ప్రధానమైన మురుగు కాలువ గాంధీ పార్క్ నుండి వెల్కం హోటల్ మీదుగా హైవే రోడ్, తంగళ్ళపల్లి రోడ్,ప్రజా మరుగుదొడ్ల వరకు నిర్మించబడి ఉన్నదని డ్రైనేజ్ కాలువలలో ప్రధానంగా ఇసుక,ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్, చెత్త చెదారము పేరుకుపోయి నీరు ప్రవహించకుండా ఆగిపోయినదని వీటిని నీటి ప్రవాహానికి అడ్డంకిగా భావించి శుభ్రం చేయించడం జరిగిందని కమిషనర్ తెలియజేశారు. మున్సిపల్ సిబ్బంది గత మూడు రోజుల నుంచి డ్రైనేజ్ కాలువలను శుభ్రం చేయడంలో అవిశ్రాంతంగా పనిచేసి కాలువలో ఇరుక్కుపోయిన ప్లాస్టిక్ బాటిల్స్, ప్లాస్టిక్ జబ్బలు క్యాన్లు, చెత్తాచెదారం తొలగించి యధావిధిగా నీళ్లు పోయేలాగా చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ ఈ పనులను పర్యవేక్షిస్తూ పాత నాళాలపైన పెద్దవి మ్యాన్ హోల్స్ నిర్మించవలసిందిగా వర్క్ ఇన్స్పెక్టర్కు ను




ఆదేశించారు. అలాగే చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాల్సిందిగా సిబ్బందికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ సంతోష్, జవాన్ అంజయ్య,సిబ్బంది రాములు, బుచ్చమ్మ ,శంకరయ్య, చంద్రయ్య లు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ చెరువును సందర్శించిన ఇరిగేషన్ అధికారులు

**చౌటుప్పల్ .నవంబర్ . ప్రభాత సూర్య:** మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం మున్సిపల్ కమిషనర్ జి. వెంకట్రం రెడ్డి చౌటుప్పల్ పట్టణములో అధిక వర్షాలకు ఊర చెరువు నిండి అలుగు పోస్తూ పట్టణంలో స్థానిక ప్రజలకు ఇబ్బందిగా ఉన్నందున దాన్ని పరిశీలించి పట్టణంలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వరద నీరు పోవుటకు ప్రణాళికలు తయారు చేయుటకై ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఎస్ ఈ ,జి.శ్రీనివాస్ రెడ్డి,ఈఈ మనోహర్, మున్సిపల్ ఏ ఈఈ నితీష్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టల తో కలసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఊర చెరువు నుండి, బస్టాండు, పోలీస్ స్టేషన్, రాంనగర్ మీదుగా వలిగొండ రోడ్డు, కల్వర్టు దగ్గర నుండి జయభుమి వెంచర్, దివి చెరువు పరిసర ప్రాంతాలను ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించటం జరిగిందన్నారు.ఈ ప్రాజెక్టుకు సంబంధించి మున్సిపల్ అధికారుల సమన్వయంతో అంచనాలు తయారు చేసి ఎమ్మెల్యేకి పంపిస్తామని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.



## ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలి

**బాధలు పెట్టకండి... ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించండి**
**మాహత్మ గాంధీ యూనివర్సిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బత్తుల శంకర్**



**చౌటుప్పల్. నవంబర్ 06. ప్రభాత సూర్య:** గత నాలుగు సంవత్సరాల నుండి ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇటు విద్యార్థులను, అటు కళాశాల యాజమాన్యాలను బాధలు పెడుతున్నదని, వెంటనే బకాయిలు చెల్లించాలని మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బత్తుల శంకర్ అన్నారు. గురువారం చౌటుప్పల్ ఉన్నత విద్యా సంస్థల సమైక్య ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో వలిగొండ రోడ్ గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వివిధ కళాశాల యాజమాన్యాలు, అధ్యాపకులు కలిసి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థినీ ,విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజు బకాయిలు గత నాలుగు సంవత్సరాల నుండి సుమారుగా పదివేల కోట్లు సకాలంలో ఇవ్వకపోవడం వల్ల ఉన్నత విద్యాసంస్థలు నడిపిస్తున్న యాజమాన్యాలకు ఆర్థిక భారం పెరిగి కళాశాల మూసి వేయవలసిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాల నుండి డిగ్రీ కళాశాలలో అనేక సందర్భాల్లో ఉద్యమాలు, రాస్తారోకోలు నిర్వహించామని తెలిపారు. కానీ, రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం వల్ల ఫాతీ ఆధ్వర్యంలో ఈనెల మూడో తారీకు నుండి నిరవధిక బంద్ కు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా భవిష్యత్ కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 8న ఎల్బీ స్టేడియం లో భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నామని తెలిపారు. ఇట్టి బంద్ ను ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలు కనీసం ఐదువేల కోట్లు ఇచ్చేదాకా బంద్ విరమించుకునే ప్రసక్తి లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రాష్ట్ర సంఘ సభ్యులతో చర్చలు జరిపి, సకాలంలో ఫీజు బకాయిలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థులకు జరగాల్సిన పరీక్షలు సకాలంలో జరగకపోవడం వల్ల పై చదువులకు వెళ్ళటం కష్టమవుతుందని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజులు విడుదల చేయాలని ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమానికి మండల జూనియర్ కళాశాల యజమాన్యాలు పూర్తి మద్దతును ప్రకటించాయన్నారు. ఈ కార్యక్రమంలో నలంద డిగ్రీ కళాశాల డైరెక్టర్ చిలువేరు దుర్గయ్య, గాయత్రీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య, మాతృశ్రీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మహేందర్ రెడ్డి, శ్రీ చైతన్య పారామెడికల్ డైరెక్టర్ ఢిల్లీ శేఖర్ రెడ్డి, జేబీఎం ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ గంగాపురం జంగయ్య, ప్రతిభ ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, కళాశాల అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్ పై అయోమయంలో రజక వృత్తిదారులు?

**గోపి రజక**
**18 నెలలుగా బిల్లులు రాక వృత్తిదారులపై విద్యుత్ అధికారుల ఒత్తిడి ? కేతూరి శివన్న**
**తక్షణమే బకాయిలు విడుదల చేయాలి నాగేష్**



**మహబూబ్నగర్, నవంబర్ 06( ప్రభాత సూర్య ):** తెలంగాణలో 250 యూనిట్ల ఉచిత విద్యుత్ గత ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాన్ని ఈ ప్రభుత్వం కొనసాగిస్తుందని బిసి మంత్రి పొన్నం ప్రభాకర్ గతంలో చెప్పడం జరిగింది కాని 18 నెలలుగా బిల్లులు రాక అయోమయంలో వృత్తి దారులు ఉన్నారని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక అన్నారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలోని జిల్లా కార్యాలయంలో గురువారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్యనాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 73 వేల మంది రజక వృత్తి దారులు ఉచిత విద్యుత్ పై ఆధారపడి ఇస్త్రీ చేస్తున్నారని కానీ 18 నెలలుగా ఒక్కొక్కరికి వెయ్యిలలో బిల్లులు రావడం విద్యుత్ అధికారులు కట్టాలని ఒత్తిడి చేయడం ఈవిధంగా ఇస్త్రీ చేసే వృత్తిదారులు అయోమయంలో పడ్డారని గోపి రజక అన్నారు. కరెంట్ డిపార్ట్మెంట్ కు కోట్లలో ఉన్న ఉచిత విద్యుత్ బకాయి బిల్లులను తక్షణమే ప్రభుత్వం చెల్లించి వృత్తిదారులను ఆదుకోవాలి వారన్నారు. బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ ని గతంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర కమిటీ వారిని కలిసి విషయాన్ని వివరించడం జరిగింది కాబట్టి వారు పెద్ద మనస్సు చేసుకొని తక్షణమే ఉచిత విద్యుత్ బిల్లుల బడ్జెట్ విడుదల చేస్తారని రాష్ట్ర రజక కులవృత్తిదారులు ఆశాభావంతో ఉన్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యోగుల సంఘం నాయకులు సి.సతీష్ దర్మపుర్ ,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మడెలయ్య నాగేష్,పట్టణ ప్రధాన కార్యదర్శి మైబు రజక తదితరులు పాల్గొన్నారు

## అఖండ ట్రస్ట్ ఆధ్వర్యం లో రాచకొండలో అఖండ దీపారాధన



**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 06( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల రాచకొండ ఫోర్ట్ పైన కార్తీక పౌర్ణమి సందర్భంగా అఖండ ట్రస్ట్ ఆధ్వర్యంలో వీరపట్నం గంగమ్మకు హారతి ఇచ్చి గ్రామ గ్రామాల పురవీధుల నుండి భక్తుల ధూప దీప హారతిలను అందుకుంటూ రాచకొండ శివలింగం వరకు జరుగుతూ 11వ సారీ అఖండ జ్యోతి ప్రజ్వలన అంగరంగ వైభవంగా వెలిగించారు.ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ ఈ అఖండ జ్యోతి వెలిగించడం యొక్క ఉద్దేశం ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని,పాడి పంటలు సమృద్ధిగా పండుతాయని వారు చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో సదా వెంకట్ రెడ్డి, ఓరుగంటి శ్రీనివాస్, సూరపెల్లి వెంకటేష్, గోర వీరేష్ గౌడ్, వంగరి రఘు, పత్రికా విలేకరి సింగం కృష్ణ, రవీందర్ రెడ్డి, భాస్కర్, చందు, భాను చందర్, ముత్యాల, శివ, వెంకటేష్, రమేష్, వీరేశం, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,భక్తులు తదితరులు,పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నివారణపై అవగాహన

**రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సమన్వయకర్త ముబీన్**

**పెబ్బేరు. నవంబర్ 06 ప్రభాత సూర్య** పెబ్బేరు మండల కేంద్రంలోని మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో బాల్య వివాహాల నివారణపై రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో యాక్సెస్ టు జస్టిస్ 100 రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సమన్వయకర్త ముబీన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని బాల్య వివాహాలపై, చట్టాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సమన్వయకర్త ముబీన్ మాట్లాడుతూ ఆడపిల్లలకి18 సంవత్సరాల నిండే వరకు వివాహం చేయడం నేరమన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలందరూ తప్పనిసరిగా చదువుకోవాలని సూచించారు. గ్రామంలో కిశోరి వికాసం కార్యక్రమంలో బాలికలను గ్రూపుగా ఏర్పాటు చేసి బాల్య



వివాహాలు జరిగే సమయంలో తమకు సమాచారం ఇచ్చి బాల్యవివాహాలు అరికట్టేందుకు సహాయ పడాలన్నారు. అదేవిధంగా చిన్న వయసులో పెళ్లి చేసుకోవడం వల్ల అమ్మాయిలకు కలిగే నష్టాలు గురించి ప్రసవ సమయంలో ఎదుర్కొనే సమస్యల గురించి కూలంకుషంగా వివరించారు. అమ్మాయిలు చదువుకొని ఆర్థికంగా ఎదగాలని పెళ్లి వయసు వచ్చేవరకు పెళ్లి చేసుకోకుండా చదువుకొని కొనసాగించాలని తెలియజేశారు. బాల్యవివాహ నిరోధక చట్టం గురించి,సఖి




సెంటర్ గురించి,చైల్డ్ హెల్ప్లైన్ గురించి అవగాహన కలిగించారు. అలాగే జీవితంలో ఎలాంటి పరిస్థితులు వచ్చిన ఆ సమస్యలకు తట్టుకొని మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయచంద్ర, అధ్యాపకులు దశరథ, అనిత, చిన్నబాబు, అనిల్, క్రాంతి, తిరుపతి, యశ్వంత్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## కొండపోచమ్మ డెలివరీ కెనాల్ నీటి విడుదల అపివేయాలి

**సిద్దిపేట :** కొండపోచమ్మ సాగర్ జలాశయం నుండి జగదేవ్ పూర్ మండలం, భువనగిరి ప్రాంతాలకూ విడుదల చేసే డెలివరీ కెనాల్ నీటి విడుదల ఆపివేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. డెలివరీ కెనాల్ గేట్ లలో సాంకేతిక లోపం తలెత్తడం వల్ల గేట్లు మూసివేత జరగడం లేదనీ నీటిపారుదల శాఖ అధికారులు తెలిపగానే జిల్లా కలెక్టర్ కె. హైమావతి డెలివరీ కెనాల్ పరిశీలించి ఇరిగేషన్ డిఈ, ఏఈ లు ప్రయత్నించిన మూతపడకపోగా ఈ సమస్యను జిల్లా ఇంచార్జ్ మంత్రి సమాచారం అందించగానే గురువారం జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర నీటి పారుదల అధికారులు బృందం కొండపోచమ్మ సాగర్ జలాశయ డెలివరీ కెనాల్ ను పరిశీలించి మూసివేయడానికి కావలసిన ప్రణాళికను సిద్ధం చేసారు. సాంకేతిక లోపం గల కారణాలను గుర్తించి తక్కువ సమయంలో మూత పడేలా చర్యలు తీసుకోవాలని నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. గేట్లు తెరవడానికి మరియు మూయడానికి భవిష్యత్ లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు.

## నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికై, నిరంతరం పోరాడుతుంది

**నాయి బ్రాహ్మణ జన జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పునూతల బాలకృష్ణ**

**హైదరాబాద్, నవంబర్ 06( ప్రభాత సూర్య ):** హైదరాబాద్ బషీర్ బగ్ ప్రెస్ క్లబ్ గురువారం నాయి బ్రాహ్మణ జన జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయి బ్రాహ్మణ జన జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పునుంతల బాలకృష్ణ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు తరతరాలుగా తమ సాంప్రదాయ కుల వృత్తులైన క్షౌర, మంగళ, వాయిద్య ,గ్రామీణ వైద్యం ద్వారా సమాజానికి సేవలు అందిస్తున్నారని, నాయి బ్రాహ్మణుల చైతన్యానికి, నాయి బ్రాహ్మణుల స్థితిగతుల మార్పు కొరకు, నాయి బ్రాహ్మణ జీవన విధానంలో మార్పు, నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కొరకు నాయి బ్రాహ్మణ జన జాగృతి సంస్థ ఏర్పడిందని, రానున్న రోజుల్లో నాయి బ్రాహ్మణ సమస్యల కోసం తగు కార్యచరణ ప్రకటిస్తామని అన్నారు. సమాజంలో నాయి బ్రాహ్మణ క్షౌర కులస్తులు వివక్షకు గురవుతున్నారని, ప్రభుత్వం నామినేటెడ్ పదవుల్లో నాయి బ్రాహ్మణులకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. క్షౌరశాలల ఏర్పాటుకు వడ్డీ లేని రుణాలు మంజూరు



చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ ప్రక్రియ నేపథ్యంలో ఉప వర్గీకరణ చేసి అత్యంత వెనుకబడిన నాయి బ్రాహ్మణులకు సామాజిక న్యాయం పాటించాలన్నారు. రానున్న రోజుల్లో నాయి బ్రాహ్మణులను చైతన్యపరిచి రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించే విధంగా గ్రామ, గ్రామాన తిరుగుతూ చైతన్య పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నాగిళ్ల ప్రవీణ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సికిలమెట్ల ప్రభాకర్, ఉపాధ్యక్షులు బిక్షపతి, సలహాదారుడు కొత్తపల్లి రవి, బొల్లంపల్లి విజయ్ కుమార్, గడల శివప్రసాద్, తదితర నాయి బ్రాహ్మణ నాయకులు పాల్గొన్నారు.

# అనుమతులేంటి... సభ నిర్వహించి తీరుతాం

**హైదరాబాద్ :** జూబ్లిహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బోరబండలో సభ పెట్టాలనుకున్న బండి సంజయ్‌కు పోలీసులు షాక్ ఇచ్చారు. ఆయన సభకు అనుమతి రద్దు చేశారు. షెడ్యూల్ ప్రకారం ఈరోజు సాయంత్రం బోరబండలో మీటింగ్ జరగాల్సి ఉండగా, భద్రతా కారణాలు చెబుతూ పోలీసులు అనుమతిని వెనక్కి తీసుకున్నారు. ఈ నిర్ణయంపై బీజేపీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. "అనుమతి ఇచ్చి తర్వాత రద్దు చేయడమేంటి?" అని వారు ప్రశ్నించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సాయంత్రం బోరబండలో మీటింగ్ జరిపి తీరుతామని బీజేపీ నేతలు స్పష్టం చేశారు. బోరబండ ప్రాంతంలో పోలీసులు భారీగా మోహరించారు. ఏవైనా అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఈసీ అనుమతి ఇచ్చినా పోలీసులు అనుమతి ఇవ్వకపోవడమేమిటని ఆయన ప్రశ్నించారు. "బోరబండకు నేనొస్తున్నా.. ఎవరు అడ్డుకుంటారో చూస్తా. ఇలాంటి అడ్డంకులు బీజేపీ ఎన్నో సార్లు ఎదుర్కొని పోరాడింది. మళ్లీ కూడా వెనక్కి తగ్గేది లేదు."



అని బండి సంజయ్ ప్రకటించారు. ప్రజా కార్యక్రమాలను అడ్డుకోవడం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమని ఆయన విమర్శించారు. తెలంగాణలో ప్రజా హక్కుల కోసం బీజేపీ నిరంతరం పోరాడుతుందని, ప్రజల మద్దతుతో పార్టీ మరింత బలపడుతుందని బండి సంజయ్ పేర్కొన్నారు. ఈ వివాదంపై పోలీసులు స్పందించారు. తమను ఎవరూ అనుమతి అడగలేదని అది రిటర్నింగ్ అధికారి పరిధిలోకి అంశమన్నారు. కానీ బండి సంజయ్ ఈ వాదనను ఖండించారు. తాము అనుమతి అడిగామని.. అ?లగే పోలీసులు తిరస్కరించారని ఆధారాలను విడుదల చేశారుకాంగ్రెస్ నేతలు మజ్లిస్ భయంతోనే ప్రచారానికి అనుమతి నిరాకరించారని బీజేపీ నేతలు అంటున్నారు. తమ సత్తా ఏమిటో చూపిస్తామని.. అందరూ బోరబండకు రావాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు. స్వయంగా కేంద్ర సహాయ మంత్రి హోదాలో ఉన్న ఆయన ఇలా పోలీసులు అనుమతి నిరాకరించినా.. సభకు పిలుపునివ్వడం సంచలనంగా మారుతోంది.

# కాంగ్రెస్ అభ్యర్థికి గౌడ సంఘాల మద్దతు

**జూబ్లీహిల్స్ :** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని మధురా నగర్ లో గౌడ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు గౌడ సంఘాలు ఏకగ్రీవంగా మద్దతు ప్రకటించాయి. ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, సినీ నటుడు సుమన్ హస్త కళల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ గౌడ్,బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, ,చిన్న శ్రీశైలం యాదవ్,ఇతర ముఖ్య నేతలు,గౌడ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నవీన్ యాదవ్ గెలుపు కోసం కృషి చేయాలని వారి సందేశాన్ని తెలియజేస్తున్నా ఇది నియోజకవర్గానికి ఉప ఎన్నిక. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీ గెలిపించారు. గౌడ్ లు , ముదిరాజ్, యాదవ్ నాయి బ్రాహ్మణ అన్ని బలహీన వర్గాలకు దేశంలోనే మొదటి సారి కుల సర్వే



చేసి బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చట్టం చేశాం. ఇక్కడ శాసన సభ ఏకగ్రీవ తీర్మానం చేసి పార్లమెంట్ లో అడ్డుకుంటున్నారు. ఉప ఎన్నికల్లో గెలిచి బలహీన వర్గాల ఐక్యత చూపెట్టాలి. నవీన్ యాదవ్ కు ప్రభుత్వం కేబినెట్ అండగా ఉంది. మనవాడు మన సమస్యలు తెలిసిన వాడు. రాజకీయంగా అందరి మద్దతు ఉంటేనే విజయం సాధిస్తాయని అన్నారు. అందరం మనమే అభ్యర్థి అనుకోని పని చేయాలి. రేణుకా ఎల్లమ్మ తల్లి బిడ్డను సర్దార్ సర్వాయి పాపన్న బిడ్డను. ఆపదలో ఉన్నప్పుడు రాకపోతే బాధ్యత ఉన్నది. ఈ సంవత్సరం 40 లక్షల ఈత మొక్కలు నాటడం జరిగింది. నేను ఉండే క్వార్టర్స్ లో కూడా ఈత చెట్లు పెట్టించాను. హైదరాబాద్ ఇంచార్జి మంత్రి ఇక్కడ ఉన్న ఎమ్మెల్యేలు బలహీన వర్గాల వారే ఉన్నారు.. వాళ్లంతా నాపట్ల సానుకూలంగా బ్రదర్ లా ఫీల్ అవుతారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వర్గాలనే తేడాలు లేకుండా ఐక్యంగా ఎంపిలమంతా ఉద్యమించాం. సినీ నటుడు సుమన్ గల్లి గల్లి తిరుగుతున్నారు నవీన్ యాదవ్ గెలుపు కోసం పని చేస్తున్నారు. మనమంతా షాపులు , దుకాణాలు ,వ్యాపార సముదాయాలు ఎక్కడికెళ్లినా నవీన్ యాదవ్ గెలుస్తున్నారు అని ప్రచారం చేయాలి. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి ఛాంపియన్.. అలాంటి పార్టీ నవీన్ యాదవ్ కు అవకాశం ఇచ్చింది. అందరం ఐక్యంగా పని చేసి నవీన్ యాదవ్ ను గెలిపించుకోవాలని అన్నారు.

# అట్టహాసంగా స్పోర్ట్స్ మీట్ ప్రారంభించిన కలెక్టర్

కరీంనగర్ : మానకొండూరు మండలం దేవంపల్లిలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో 11వ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్-2025 అట్టహాసంగా ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జ్యోతి వెలిగించి ఈ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. విద్యార్థుల ప్రతిభ పాతవాలను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ పాల్గొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. జూన్ 3 పరిధిలోని సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల పరిధిలోని 12 సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లకు చెందిన బాలురు ఈ పోటీల్లో పాల్గొననున్నారు. 6, 7, 8 తేదీల్లో జరిగే ఈ స్పోర్ట్స్ మీట్లో వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, హై జంప్, లాంగ్ జంప్ వంటి క్రీడా పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ప్రిన్సిపాల్ జగన్నాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## మృతురాలికి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందచేసిన

**బిఆర్ఎస్ నాయకులు బెల్లంకొండ నర్సింహా**



**సంస్థాన్ నారాయణపురం,నవంబర్06(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం గంగమూల తండ గ్రామ పంచాయతీ పరిధిలోని నిరుపేద కుటుంబానికి చెందిన కరంటోతు తాహూర్ భార్య కరంటోతు పరింగా గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ వార్డు సభ్యులు బెల్లంకొండ నర్సింహా గురువారం చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెగావత్ బిచ్యా నాయక్ తో కలిసి పరింగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ సంతాపం ప్రకటించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.అనంతరం పరింగా కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం అందచేశారు.భవిష్యత్తులో తావూర్ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎంసీ ఛైర్మెన్ నేరడి నర్సింహ,నాయకులు చుక్క నర్సింహ,కొండూరు నర్సింహ, బిఆర్ఎస్ యువజన సంఘం నాయకులు నాతి బంగారు రాజు గౌడ్,చుక్క కళ్యాణ్,ఏర్పుల సాయి తదితరులు పాల్గొన్నారు.


## సుర్దేపల్లి గ్రామంలో చెరుకు పంటపై మధుకాన్ సంస్థ అవగాహన సదస్సు



**ఖమ్మం( సూర్య ప్రతినిధి )** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి గ్రామంలో చెరుకు పంట ఆవశ్యకత లాభాలు ప్రోత్సాహకాల గురించి రాజేశ్వరపురం మధుకాన్ షుగర్స్ సంస్థ అవగాహన సధస్సు ఏర్పాటు చేసింది. యాజమాన్యం ఇచ్చు ప్రోత్సాహాలు మరియు మద్దతు ధర గురించి వివరించినారు.రాబోయే కాలంలో చెరుకు పంటకు మంచి భవిష్యత్తు ఉంటుందని మేకనైజేషన్ హార్వెస్టింగ్ గురించి కొత్త చెరుకు రకాల గురించి డిజిఎం కే అప్పారావు వివరించినారు.ఈ కార్యక్రమంలో డిఎంసి మీసా వెంకటేశ్వరావు ఫీల్డ్ మెన్ లు పి సింహాచలం అడపాల రమేష్ రైతులు కడియాల శ్రీనివాసరావు బలుసు హనుమంతరావు పసల భాస్కరరావు పెంటి వెంకటేశ్వర్లు కొనగోళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**రైతులను ఆదుకోవాలి**
**టీఆర్ఎస్ ( డి) రాష్ట్ర**
**అధ్యక్షులు నరాల సత్యనారాయణ**



**ఖమ్మం ( సూర్య ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రంలో వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి రైతులను ఆదుకోవాలని టీఆర్ఎస్ ( డి) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు. పంట చేతికి అంది వచ్చిన సమయంలో ఈ విధంగా జరగడం వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకు పోయారని ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ప్రకటించాలని కోరారు.రైతులు ప్రైవేటు వ్యక్తుల దగ్గర అప్పులు తీసుకురావడం వల్ల విపరీతమైన వడ్డీలు పెరిగి పంట చేతికి రాక దిక్కుతోచని స్థితిలో తెలంగాణ రైతాంగం కొట్టుమిట్టాడుతున్నారు. తెలంగాణ రైతులు అప్పుల్లోనే పుట్టారు. అప్పుల్లోనే పెరుగుతున్నారు. తెలంగాణలో రైతాంగం యొక్క ప్రధానమైన పంట లు వరి మొక్కజొన్న పత్తి మిర్చి పొగాకు పసుపు చెరకు మినుములు పెసలు తదితర పంటలు మొన్న కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయాయి. నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వము 40 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ జనసమితి సభ్యత్వ నమోదు ఈ నెల 12 లోపు పూర్తి చేయాలి

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు**



**ఖమ్మం( సూర్య ప్రతినిధి )** తెలంగాణ జనసమితి పార్టీ సభ్యత్వ నమోదు ఈ నెల 12 లోపు పూర్తి చేయాలని తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు అన్నారు. నిన్న ఖమ్మం లో మీడియా తో మాట్లాడుతు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో క్రియశీల సభ్యత్వం నమోదు నవంబర్ 12 తేదిగా నిర్ణయం తీసుకోవడం జరిగింది అని ఈ నెల 16 లోపు పూర్తి చేసిన సభ్యత్వ రుసుము పూర్తి అయినా సభ్యత్వా లు జిల్లా ఇంచార్జి అయినా నాకు అప్పగించాలి అని నవంబర్ 24 నుండి సభ్యత్వాలు పూర్తియినా మండలాల్లో పూర్తి స్థాయి మండల కమిటీ లు వేసుకొని డిసెంబర్ 9న రాష్ట్ర పార్టీ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం సమక్షంలో జిల్లా నూతన కమిటీ ని ఏర్పాటు చేసుకుంటామని విజ్ఞప్తి చేస్తున్నమని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు డాక్టర్ సయ్యద్ అజీమ్ గడ్డం వెంకట రెడ్డి బట్టు రాజేందర్ బెల్లంకొండ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# వలసలపై వితండవాదాలు!

వలసలపై అమెరికాలో ఇప్పుడు కొనసాగుతున్న వ్యతిరేకత చాలా చిత్రమైనది. నిజానికి వలసలపై వారి వైఖరి, ధోరణిపై అర్థమే లేదు. అమెరికన్లు అంతా ఇలాగే లేరు కాని, ప్రస్తుతం ఈ ధోరణిదే ఆధిపత్యం. వలసలపై మాట్లాడే చర్చించే నైతిక అర్హతలు ప్రస్తుతం అమెరికన్లుగా చలామణి అవుతున్న వారికి కనీస మాత్రంగా కూడా లేవు. చదువు, బతుకు దెరువు కోసం ఇతర దేశాలనుంచి అమెరికాకు వలస వచ్చిన విద్యార్థులు, యువతపై తీవ్రమైన వ్యతిరేకత, కోపం, ద్వేషం వ్యక్తం కావడం చాలా చిత్రమైన సంగతి. ఆశ్చర్యకరంగా ఇప్పుడు అధికారంలో ఉన్న డొనాల్డ్ ట్రంప్ దొరవారు ఈ నినాదంపైనే గద్దెనెక్కారు. ఆయనతో సహా వలసలను వ్యతిరేకిస్తున్న వాళ్లు తన మూలాలు ఏమిటి అనే ప్రశ్న వేసుకుంటే వారి నోరు పెగిలే అవకాశం ఏమాత్రం లేదు. గొంతులో పచ్చి వెలక్కాయ పడిపోయి ఒక్కరికి కూడా మాటపెగలదు. 90 శాతానికి పైగా ప్రస్తుత అమెరికన్ పౌరుల మూలాలు అమెరికా భూభాగం వెలుపలివే. వీరెవ్వరు కూడా అమెరికా భూమి పుత్రులు ఎంత మాత్రంకారు. ఎక్కువగా యూరోపియన్ దేశాలకు చెందిన వీళ్ళ తాతలు, ముత్తాతలు ఇంగ్లండ్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ లాంటి యూరప్ దేశాలకు చెందిన వారు. దాదాపుగా వీళ్లంతా తెల్లతోలు కలిగిన ప్రజలే. ఆఫ్రికా నుంచి వచ్చిన నల్లతోలు ప్రజలు వారంతట వారుగా అమెరికాకు వచ్చిన వారు కాదు. బలవంతంగా తీసుకు రాబడిన వారే ఇప్పటి అమెరికన్ నల్లజాతీయులు. యూరప్ నుంచి అమెరికాకు వలస వచ్చిన తెల్లతోలు యూరోపియన్లు తమ వ్యక్తిగత సేవలు, ఆక్రమించిన వ్యవసాయ భూముల్లో వెట్టి కూలీలుగా పని చేయడానికి ఆఫ్రికా నుంచి బలవంతంగా బానిసలుగా తరలించబడిన వారే నల్లజాతీయులు. అసలైన భూమి పుత్రులు, నిజమైన అమెరికన్లు కేవలం రెడ్ ఇండియన్ల మాత్రమే. స్థానికులు, భూమి పుత్రులు అయిన ఈ రెడ్ ఇండియన్లు ఇప్పుడు అమెరికాలో కడు దయనీయ జీవితాలను వెళ్ల బుచ్చుతున్నారు. కేవలం కూలీలుగా, నాల్గవ తరగతి ఉద్యోగులుగా మాత్రమే వీళ్లు బతుకులను వెళ్లదీస్తున్నారు. వారి భూములు, అడవులను ఆక్రమించిన తెల్లతోలు యూరోపియన్లు మాత్రం ఆధిపత్యం చేస్తూ అమెరికన్లుగా చలామణి అవుతున్నారు. ఇప్పుడు అమెరికన్లుగా చలామణి అవుతున్న వారిలో 90 శాతం వాళ్లే. ఇలాంటి వారికి ప్రస్తుత వలసలను ప్రశ్నించే నైతిక అర్హత ఎలా ఉంటుంది? ఒక్కమాటలో చెప్పాలంటే వారిది గురివింద తన కింది నలుపును కనపడనీయకుండా దాచుకొని నేను ఎర్రని దాన్ని, అందమైన దాన్ని అని విర్రవీగే గురివింద నీతి మాత్రమే అవుతుంది. అలాంటి వలస మూలాలున్న తెల్లతోలు అమెరికన్లు ఇప్పుడు చదువు కోసం, ఉపాధి కోసం ఇతర దేశాల నుంచి అమెరికాకు వచ్చిన విద్యార్థులు, యువతపై కారాలు, మిరియాలు నూరుతున్నారు. వారి ఉపాధికి అడ్డుపడుతున్నారు. భౌతిక దాడులకు సైతం పాల్పడుతున్నారు. ఆ ధోరణిని రాజకీయ అస్త్రంగా మార్చుకున్న రిపబ్లికన్ పార్టీ నిన్నటి ఎన్నికల్లో ఏకంగా గద్దెనే స్వాధీనం చేసుకోగలిగింది. దీంతో ఇటీవల కాలంలో ఆ నేల వెలుపలి నుంచి అమెరికాకు వచ్చిన విద్యార్థులు, ఉద్యోగులు చాలా ఇబ్బందులకు లోనవుతున్నారు. నిజానికి అమెరికాలో ఉపాధి పొందగలుగు తున్నది అత్యంత ప్రతిభావంతులైన యువత మాత్రమే. స్థానిక అమెరికన్లు ఇతర దేశాల యువత ప్రతిభతో పోటీ పడలేని ఫలితంగానే ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పొందగలుగుతున్నారనేది సత్యం. స్వయం కృషి, ప్రతిభలతో మాత్రమే మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందే విదేశీ విద్యార్థులపై ఇలాంటి ధోరణి వ్యక్తం కావడం న్యాయమైతే కాదు. వ్యక్తమవుతున్న వలస వ్యతిరేక ధోరణి కారణంగా అమెరికా వెలుపల ఉన్న వారి తల్లిదండ్రులు, బంధుమిత్రులు ఎంతో మానసిక క్షోభకు లోనవుతున్నారు. అమెరికా వెళ్లడం చదువుకోవడం, ఉపాధి సంపాదించడం అంత సులభమైన పని ఏమీకాదు. ఎంతో ప్రయాసతో కూడుకున్నది. డబ్బుతో ముడిపడింది. అత్యంత ప్రతిభావంతులు మాత్రమే అక్కడికి వెళ్లడానికి అర్హులు. తమ తమ దేశాల్లో మంచి ర్యాంకులతో రాణించి, అవసరమైన ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణులైన తరువాత మాత్రమే అమెరికాకు వెళ్లే అనుమతి పత్రమైన వీసాను పొందగలుగుతారు. అంతేకాదు, ప్రతిభ మాత్రమే చాలదు. ఒక్కొక్క విద్యార్థి కనీస పక్షంగా రూ. 50 లక్షలు ఖర్చు చేయగలిగేతే తప్ప అమెరికాలో మాస్టర్స్ డిగ్రీ (ఎమ్ఎస్) పొందలేరు. అలా పొందిన డిగ్రీతో అక్కడ ఉపాధి పొంది చదువు కోసం చేసిన రూ. 50 లక్షల అప్పును క్రమంగా తీర్చుకునే ప్రయత్నం చేస్తారు. అప్పు తీరిన తరువాత కొంత మెరుగైన జీవితాన్ని పొందగలుగుతారు. ఇలా అక్కడికి వెళ్లిన ప్రతిభావంతులైన యువత మేధోశ్రమ ఫలితంగానే ప్రపంచంలోనే అత్యంత శక్తి వంతమైన ఆర్థికశక్తిగా ఎదిగింది. అమెరికన్ యువతలో మేధస్సు, ప్రతిభా సామర్థ్యాలు ఉండి ఉంటే విదేశీ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు రావు కదా. ఈ వాస్తవాన్ని పక్కన బెట్టి వలస వ్యతిరేక ప్రచారాన్ని మొదలు పెట్టింది అక్కడి తెల్ల తోలు అహంకారం. ఈ ధోరణి తోడుగా అధ్యక్ష దొరవారు చిత్రవిచిత్రమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. అవన్నీ విదేశీ యువతకు పెద్ద ప్రతిబంధకాలుగా మారిపోయాయి. ఈ వలస వ్యతిరేక ధోరణి ప్రబలిపోయిన ఫలితంగా ఉపాధి అవకాశాలు చాలా వరకు అడుగంటాయి. ట్రంప్ నిర్ణయాల ఫలితంగా ఇప్పుడు అమెరికాలో షట్ డౌన్ (ప్రభుత్వ ఆర్థిక కార్యక్రమాల్లో స్తంభన) నడుస్తున్నది. 35 రోజులుగా షట్ డౌన్ కొనసాగుతున్నది. షట్‌డౌన్ ఫలితంగా ఇప్పటికే ఎన్నో బిలియన్ల డాలర్లను అమెరికా కోల్పోయిందని అమెరికా ఆర్థికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొనసాగుతున్న ట్రంప్ మూర? ధోరణి కారణంగా షట్‌డౌన్ ఇంకెన్నాళ్లు ఉంటుందో తెలియని అనిశ్చితి అమెరికాలో ఇప్పుడున్నది. ఈస్థితి ఇలాగే కొనసాగితే అమెరికా ఆర్థిక వ్యవస్థ త్వరలో కుప్పకూలిపోయే ప్రమాదం సైతం ఉంటుందని ప్రముఖ అంతర్జాతీయ పత్రికలు విశ్లేషిస్తున్నాయి. ఇప్పటికే ఆయన గద్దెపై కూర్చొని తొమ్మిది నెలలు గడిచిపోయాయి. మరో 40 నెలల పాటు ఆయనకు పాలనా అధికారం ఉంటుం ది. ఆయన తీరు ఇంకా ఇలాగే కొనసాగితే 250 యేళ్ల మేధస్సు, శ్రమల ఫలితంగా నిర్మించబడిన అమెరికా ఆర్థిక వ్యవస్థ పాలిట ట్రంప్ భస్మాసురుడిగా మారిపోతాడని కూడా అంటున్నారు. ఎంఎజిఎ/ మాగా (మేక్ అమెరికా గ్రేట్ ఎగెయిన్) నినాదం అర్థం లేనిదై పోవడం ఖాయం అని చెబుతున్నారు. వలస వెళ్లిన చోటు అమెరికా అయినా, యూరప్ దేశాలు అయినా, పెట్రోలియం వనరులు అధికంగా లభించే అరబ్ దేశాల్లోనైనా శ్రమించి నాలుగు డబ్బులు సంపాదించవలసిందే తప్ప మరోమార్గం మాత్రం లేదు. తాను ఉన్న చోట లభించే వేతనం కంటే కొంత మెరుగైన వేతనం, ఇంకొంత మెరుగైన జీవితం లభించే ప్రాంతానికి వలస వెళ్లడానికే ఏ మనిషిఅయినా మొగ్గుచూపుతాడు. దాన్ని తప్పుగా చూడడం, అభ్యంతరం వ్యక్తం చేయడం అనుచితం. మానవ సమాజాలు దేశాలుగా మారిన తరువాత ఏ దేశానికి ఆ దేశం కొన్ని నియమాలు, నిబంధనలు, పద్ధతులు, చట్టాలు ఏర్పరచుకున్నాయి. వాటిలో భాగమే వీసాల లాంటి అనుమతి పత్రాలు. అలాంటి అనుమతి పత్రాలను ఒక్కో దేశం ఒక్కో రీతిలో తమ తమ దేశాల అవసరాలకు అనుగుణంగా రూపొందించుకున్నాయి. తమ దేశ ఆర్థిక, సాంకేతిక అవసరాలను తీర్చుకునేందుకు ఇతర దేశాల పౌరులను రప్పించే, ఆకర్షించే అనేక ప్రయత్నాలను చాలా దేశాలు చేశాయి. అలా అనేక దేశాల మేధస్సును విస్తృతంగా ఆకర్షించింది అమెరికా. అలా అనేక దేశాల జాతుల ప్రజల రెండున్నర శతాబ్దాల నిరంతర శ్రమ, కృషి, మేధస్సుల వల్ల మాత్రమే నేటి అమెరికా నిర్మాణం సాధ్యమైంది. ప్రపంచం నలుమూలల నుంచి అనేక దేశాల ప్రజల వలసల శ్రమతో మాత్రమే ఆధునిక అమెరికా నిర్మాణం సాధ్యమైందనేది అందరూ అంగీకరించవలసిన సత్యం. నేటి అమెరికా అనేది ఎంతమాత్రం ఒక ఒకే ఒక్క జాతి సమూహం ఎంతమాత్రం కాదు. భిన్నజాతుల మిశ్రమం అయిన నానా జాతి సమితి లాంటి ఒక సంకరజాతి మానవ సమూహమే నేటి ఆధునిక అమెరికా. అలా అమెరికా ఒక గొప్ప దేశంగా మారిపోయింది.

# రాజకీయ అనుభవశాలి ఎన్‌జి రంగా


గోగినేని రంగనాయకులు... ఈ పేరు అంతగా ప్రాచుర్యం లేనిది. ఈ పేరు చెపితే దేశంలో గుర్తు పట్టే వారు దాదాపు ఉండక పోవచ్చు. ఆయన ఒక నిబద్ధత కలిగిన పాతతరం రాజకీయ నాయకులు. ఆయనను భారత రైతాంగ ఉద్యమపితగా భావిస్తారు. సుదీర్ఘ పార్లమెంటేరియన్‌గా గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి ఎక్కిన ప్రజాప్రతినిధి. లోక్‌సభలోనూ, ఇటు రాజ్యసభలోనూ 60 ఏళ్ళు రైతుల పక్షాన పోరాడిన నాయకులు. రాజకీయ అవగాహన కలిగిన వారికి ఇప్పుడు ఆయనెవరో స్ఫురణకు వచ్చి ఉంటుంది. రైతాంగ విధానాలకు మద్దతు నిచ్చిన ఆయనే సుదీర్ఘ రాజకీయ నేపథ్యం ఉన్న ఆచార్య ఎన్.జి.రంగా. ఆచార్య రంగా (నవంబరు 7, 1900 – జూన్ 9, 1995) భారత స్వాతంత్ర్య సమర యోధులు, పార్లమెంటు సభ్యులు, రైతు నాయకుడు. 1935లో తొలిసారి కేంద్ర శాసనసభకు సభ్యులై అప్పటి నుంచి మరణించే వరకు నిరంతరం పార్లమెంటేరి యన్ గానే కొనసాగారు. రంగా, 1900, నవంబరు 7 న గుంటూరు జిల్లా నిడుబ్రోలులో గోగినేని నాగయ్య, అచ్చమాంబ దంపతులకు జన్మించారు. నిడుబ్రోలులో ప్రాథమిక విద్యను ముగించుకొని, గుంటూరు ఆంధ్రా క్రిస్టియన్ కళాశాల నుండి పట్టభద్రు లైనారు. 1924లో భారతీ దేవితో రంగా వివాహం జరిగింది. 1926 లో ఆక్స్‌ఫర్డ్ విశ్వ విద్యాలయం నుండి ఆర్థ శాస్త్రములో బి.లిట్ పొంది భారత దేశానికి తిరిగి వచ్చిన తర్వాత మద్రాసు లోని పచ్చయప్ప కళాశాలలో ఆర్థిక శాస్త్ర ఆచార్యునిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. ఆయన ప్రధానంగా హేతువాది. 1930లో మహాత్మా గాంధీ పిలుపుకు స్పందించి రంగా భారత స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. 1933లో రైతు కూలీ ఉద్యమానికి నేతృత్వం వహించారు. కిసాన్ కాంగ్రేస్ పార్టీని స్థాపించారు. రైతుకూలీల పరిస్థితిపై గాంధీతో చారిత్రాత్మక చర్చలు జరిపారు. ఈ చర్చలలోని ముఖ్యాంశాలపై “బాపు దీవెనలు” అన్న పేరుతో రంగా ఒక పుస్తకాన్ని వెలువరించారు. ఆంధ్రలో తొలిసారి రాజకీయ పాఠశాలలను ప్రారంభించిన ఖ్యాతి రంగాదే. నిడుబ్రోలులో రామనీడు పేరుతో రాజకీయ పాఠశాలను ఏర్పాటు చేసారు. 1933వ సం.లో రంగా స్థాపించిన రాజకీయ విద్యాలయాన్ని మహాత్మాగాంధీ ప్రారంభించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రులు నారా చంద్రబాబు నాయుడు , కొణిజేటి రోశయ్య కూడా రంగా శిష్యులే. ఆ పాఠశాల గత మధుర స్మృతులకు సజీవ సాక్ష్యంగా నేటికి నిడుబ్రోలులో కొనసాగుతుంది. తొలి రాజకీయ పాఠశాలలో పుచ్చలపల్లి సుందరయ్యతో సహా కొందరు కమ్యూనిసులూ పాల్గొన్నారు. రంగా ఆంగ్లంలోను, తెలుగులోను మంచి రచయిత. ‘హరిజన నాయకుడు’ అనే నవల కూడా రాశారు. ఆంధ్ర రాజకీయాలలో గాంధీ అనుచరుడిగా పట్టాభి సీతారామయ్య ఉండగా, రంగా గాంధీకి సన్నిహితుడు కాలేక పోయారు.



అయినా పార్టీ సిద్ధాంత పరంగా గాంధేయుని గానే కొనసాగారు. సుభాస్ చంద్రబోస్ అంటే ఇష్టపడేవారు. 1937 నుంచి వాహిని అనే పత్రికను నడిపారు. 1938 నాటికే ఇందూలాల్ యాగ్నిక్‌తో కలిసి కిసాన్ సభలు నిర్వహించారు. ప్రకాశం పంతులుతో కలిసి ఆంధ్ర రాజకీయాలలో కీలక పాత్ర వహించిన రంగాకు చాలా మంది శిష్యులు ఉండేవారు. గౌతు లచ్చన్న, పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, కందుల ఓబుల రెడ్డి, చేగిరెడ్డి బాలిరెడ్డి, ఎన్.వి. నాయుడు, నీరుకొండ రామారావు, బీశెట్టి అప్పారావు, పి.రాజగోపాల నాయుడు ఇత్యాదులు ఎందరో రంగా పిలుపు నందుకొని రాజకీయాలలో ప్రవేశిం చారు. స్వాతంత్ర్య పోరాటంలో నిర్విరామంగా పాల్గొన్న రంగా అనేక పర్యాయాలు జైలు పాలయ్యారు. జైళ్ళలోకూడా రాజకీయ ఖైదీలకు పాఠశాలలు నిర్వహించారు. ఇంగ్లాండ్ లోని ఆక్స్‌ఫర్డ్ విశ్వ విద్యాలయంలో ఉన్నత విద్యాభ్యాసం చేశారు. మద్రాసు లోని పచ్చయప్పాస్ కళాశాలలో ఆర్థిక శాస్త్రాచార్యుడిగా చేరి నాలుగేళ్ళ పాటు ఉన్నప్పుడు రంగాకు విద్యార్థిగా అన్నాదొర్కై తమిళనాడు ముఖ్యమంత్రి) ఉండేవారు. రంగా, అంతర్జాతీయ వ్యవసాయ ఉత్పత్తిదారుల సమాఖ్య వ్యవస్థాపకులలో ఒకరు. 1946లో కోపెన్ హేగెన్‌లో జరిగిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజెషన్ సదస్సులో, 1948లో శాన్ ఫ్రాన్సిస్కోలో జరిగిన అంతర్జాతీయ శ్రామిక సంస్థ సదస్సులో నూ, 1952లో ఒట్టావాలో జరిగిన అంతర్జాతీయ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సులోను, 1954లో న్యూయార్కులో జరిగిన ఇంటర్నెషనల్ పెజెంట్ యూనియన్, 1955లో టోక్యోలో జరిగిన ఆసియన్ కాంగ్రెస్ ఫర్ వరల్డ్ గవర్నమెంటు లోను భారత దేశం తరపున ప్రతినిధిగా పాల్గొన్నారు. స్వాతంత్ర్యానంతరం తొలి ఎన్నికలు వచ్చేనాటికి ముఠా తగాదాల కారణంగా రంగా కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వచ్చి కృషికార్ లోక్ పార్టీ స్థాపించారు. ఆ ఎన్నికలలో చిత్తూరు, శ్రీకాకుళం జిల్లాల్లో మాత్రమే కృషీకార్ లోక్ పార్టీ అభ్యర్థులు గెలిచారు. తరువాత సహకార రంగ వ్యవసాయానికి బద్ధ వ్యతిరేకి అయిన రాజాజీతో కలిసి స్వతంత్ర పార్టీని స్థాపించారు. రంగా స్వతంత్ర పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులై ఒక దశాబ్దం పాటు నిర్వహించారు. 1962 సార్వత్రిక ఎన్నికలలో పార్టీ 25 స్థానాలలో గెలిచి బలమైన ప్రతి పక్షముగా రూపుదిద్దు కొన్నది. 1972లో రంగా తిరిగి కాంగ్రెస్ (ఐ)లో చేరి, ఇందిరా గాంధీ కి సన్నిహితులై చివరి వరకూ కాంగ్రెస్ లోనే కొనసాగారు. నెహ్రూ నాయకత్వాన్ని, ఆయన ప్రతిపాదించిన సహకార వ్యవసాయాన్ని కాదని దేశ వ్యాప్తంగా స్వతంత్ర పార్టీ ఏర్పడగా, దానికి తొలి అధ్యక్షులుగా ఆచార్య రంగా ఉన్నారు. రాజగోపాలా చారి, మినూ మసానీ, పీలూ మోడీ, రత్నస్వామి, బెజవాడ రామచంద్రా రెడ్డి మొదల్కెనవారు ఎందరో రంగాతో చేతులు కలిపారు. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా ఏర్పడిన పార్టీలో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి కూడా తొలిదశలో ఉన్నారు. క్రమేణా స్వతంత్ర పార్టీకి రంగా దూరం అవుతూ వచ్చారు. జాతీయ నాయకులలో అంబేద్కర్‌తో రంగా సన్నిహితంగా ఉండేవారు. రాజ్యాంగ సభకు అంబేద్కర్ పేరును ప్రతిపాదించడంలో ఆయన కీలకపాత్ర వహించారు. ఆంధ్రలో సంస్కరణ వివాహాలను రంగా ప్రోత్సహించారు. 1952 నుండి 62 వరకు తెనాలి, 62 నుండి 67 వరకు చిత్తూరు, 67 నుండి 70 వరకు శ్రీకాకుళం, 80 నుండి 84, 84 నుండి 89 వరకు, 89 నుండి 91వరకు మూడుసార్లు వరుసగా గుంటూరు లోకసభ నియోజకవర్గ స్థానాలకు ప్రాతినిథ్యం వహించారు. 1946లో కోపెన్ హేగన్‌లో జరిగిన వ్యవసాయ సమాఖ్యలో పాల్గొన్నారు. 1952లో కామన్వెల్త్ పార్లమెంటరీ సమావేశంలో పాల్గొని అటావా నగరంలో ప్రసంగించారు. 1954లో న్యూయార్క్‌లో జరిగిన అంతర్జాతీ య రైతు సమాఖ్యలో ప్రధానోపన్యాసం చేశారు. 1955లో టోక్యోలో జరిగిన ‘ఏషియన్ కాంగ్రెస్ ఫర్ వరల్డ్ గవర్నమెంట్’ సభలో సుదీర్ఘోపన్యాసం చేశారు. రైతు సమస్యల్ని అంతర్జాతీయ సభ ల దృష్టికి తీసుకువచ్చారు. పొగాకు, పత్తి రైతుల, చేనేత కార్మికుల సమస్యలకు అధిక సమయాన్ని వినియోగించారు. ఇంగ్లీషులోనూ, తెలుగులోనూ పుంఖాను పుంఖంగా రచనలు చేశారు. రైతులు విప్లవోద్య మాలలో నిర్వహించిన పాత్రను అధ్యయనం చేసి రివల్యూ షనరీ పెజంట్స్, ది క్రెడో ఆఫ్ వరల్డ్ పెజంట్స్ అనే గ్రంథాలు రాశారు. రంగా సుదీర్ఘ కాలం పార్లమెంట్ సభ్యునిగా రికార్డు సృష్టించి, గిన్నిస్ బుక్‌లోకి ఎక్కారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎలాంటి పదవులు లేకుండా ప్రతిష్ఠాత్మకమ్కెన నీతివంతమ్కెన రాజకీయాన్ని పాటించి,95 సంవత్సరాల వయస్సులో ఆయన అనారోగ్యంతో 1995 జూన్ 8వ తేదీన నిడుబ్రోలులోని ఆయన స్వగృహమైన గోభూమిలో తుది శ్వాస విడిచారు.

# నిరంతర పరిశోధనే శాస్త్రమథనం

విజ్ఞాన ఆవిష్కరణల్లో భారతీయులకు నోబెల్ రావడం గగన సదృశం. సర్ సివి రామన్ ఆ ఘనత సాధించారు. అంతేకాదు, విజ్ఞాన శాస్త్రంలో ఆఘనత సాధించిన ఏకైక ఆసియా వాసిగానూ ఖ్యాతి గడించారు. సైన్సులో ఎవరూ చేయలేని సాహసాలను అత్యంత సునాయాసంగా చేసి చూపించి, విశ్వ వినువీధిలో భారత కీర్తి పతాకాన్ని రెపరెప లాడించిన మహా జ్ఞాని చంద్రశేఖర్ వెంకటరామన్ (సి వి రామన్). వైజ్ఞానిక రంగంలో ప్రపంచ దేశాలను తలదన్నేలా భారత్‌ను శక్తివంతంగా చూపి, అబ్బుర పరిచే ప్రయోగాలకు నిలువెత్తు వేదికలా నిలిచారు సర్ సివి రామన్. వైజ్ఞానిక రంగంలో తొలి నోబెల్ అందుకున్న విజ్ఞాన ఖని. ఒక్క మాటలో చెప్పాలంటే వైజ్ఞానిక శాస్త్రానికే వైద్యుడిలా మారిన మహోన్నతుడు. ఆధునిక భారత విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప జేసిన వ్యక్తిల్లో సర్ సీవి రామన్ మొదటివారు. సీవీ రామన్ నవంబర్ 7, 1888 తమిళనాడులోని తిరుచురాపల్లిలో జన్మించారు. తండ్రి చంద్రశేఖర్ అయ్యర్, తల్లి పార్వతి అమ్మాళ్. తండ్రి విశాఖపట్నంలోని ఏవీఎన్ కళాశాలలో లెక్చరర్ గా పని చేయడం వల్ల రామన్ బాల్యం, విద్యాభ్యాసం అక్కడే జరిగింది. అనంతరం మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో చేరి 19 ఏళ్లకు ఫిజిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేశారు. ఆ తర్వాత తల్లిదండ్రుల కోరిక మేరకు ఐసిఎస్ పాస్కై కలకత్తా ప్రభుత్వ ఆర్థికశాఖలో డిప్యూటీ అకౌంటెంట్ జనరల్‌గా చేరారు. ఆ సమయం లోనే పరిశోధనలపై ఆసక్తి పెంచుకున్నారు. పరిశోధనల కోసం భారతీయులు విదేశాలకు వెళ్లడమేమిటి?. విదేశీయులే.. పరిశోధనల కోసం ఇక్కడకు రావాలని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి రామన్. రామన్ ముందు వరకూ స్కెన్స్‌లో నోబెల్ బహుమతులు పాశ్చాత్యులకే దక్కేవి. కానీ, రామన్ అచ్చమైన భారతీయునిగా ఈ గడ్డప్కెనే చదువుకొని, తలమానికమైన పరిశోధన జరిపి స్కెన్సులో దేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పి భారత్ కు నోబెల్ సాధించి పెట్టారు. ‘నా మతం సైన్సు.. దానినే జీవితాంతం ఆరాధిస్తా..’ అని చెప్పి తుదిశ్వాస వరకూ శాస్త్రాన్వేషణ లోనే గడిపిన దార్శనికుడు. “విజ్ఞాన శాస్త్ర సారాంశం, ప్రయోగ శాలల పరికరాలతో వికసించదు. నిరంతర పరిశోధన, స్వంతంత్రంగా ఆలోచించే ప్రవృత్తి ఇవే విజ్ఞాన శాస్త్ర సాగరాన్ని మథించి వేస్తాయి” అంటూ ఆయన చేసిన ప్రసంగం నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. ఉదయాకాశంలోని వెలుగుల్లో చెట్లు ఎంత అందంగా కనబడతాయో మీరు ఎప్పుడ్కెనా గమనించారా? నాకు వీటిని చూస్తూ ఉంటే స్ఫటిక నిర్మాణం గురించిన ఆలోచనలు వస్తుంటాయి. అందుకే “విజ్ఞానం అత్యుత్తమ్కెన సృజనాత్మక కళారూపం అని రామన్ ఎప్పుడూ చెబుతుండే వారు. మెర్క్యూరీ ల్యాంప్ నుండి ఏకవర్ణ కాంతి తరంగాలను ఒక పారదర్శక యానకం గుండా ప్రసరింపజేస్తే, యానక ధర్మాలపై ఆధారపడి ఆ కాంతిలో కొంత భాగం వివర్తనం చెంది, తక్కువ తరంగ ధైర్ఘ్యం గల కాంతిగా బహిర్గత మౌతుంది. సముద్ర జలంపై ఇదే ప్రక్రియతో నీలి రంగు కాంతి బహిర్గతమవుతుంది. దీనినే ‘రామన్ ఫలితం’ (రామన్



ఎఫెక్ట్) అంటారు. రామన్ జీవితంలో మరో మైలురాయి రామన్ ఎఫెక్ట్ సిద్ధాంతం. వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని, దాని వల్లనే అది తన గమనాన్ని మార్చుకుంటుందని తన సిద్ధాంతాల ద్వారా రుజువు చేశారు రామన్. అప్పటికున్న అరకొర సదుపాయాలతోనే మన దేశ విజ్ఞాన కిరణాలను నలుదిశలా ప్రసరింప జేశారు. సూర్యుని నుంచి వెలువడే తెలుపు వర్ణపు కాంతి వాయువులోని అణువులప్కె పడి, వాటి ప్రయాణ దిశను మార్చు కుంటాయని తన పరిశోధనల ద్వారా తెలుసుకున్న సి.వి. రామన్ ఓ సిద్ధాంతాన్ని సూత్రీకరించాడు. వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని 1928 సంవత్సరం, ఫిబ్రవరి 28న రామన్ మొట్ట మొదటిసారి ప్రకటించారు. పారదర్శకంగా ఉన్న ఘన లేదా ద్రవ లేదా వాయు మాధ్యమం గుండా కాంతిని ప్రసరింప చేసినప్పుడు అది తన స్వభావాన్ని మార్చు కుంటుంది. ఈ విషయాన్ని 1928 మార్చి 16 న బెంగుళూరులో జరిగిన శాస్త్రజ్ఞుల సదస్సులో చూపించాడు. అతను అనుకున్నట్లే 1928 ఫిబ్రవరి 28 న “రామన్ ఎఫెక్టు” ఆవిష్కరించడం జరిగింది. ఈ పరిశోధనను అభినందిస్తూ బ్రిటీష్ ప్రభుత్వం 1929 లో “నైట్ హుడ్” బిరుదుతో సత్కరించింది. ఈ రామన్ ఎఫెక్టు అసామాన్యమైనదని, అందులో 200 రూపాయలు కూడా ధర చేయని పరికరాలతో ఆ విషయ నిరూపణ జరగడం అద్భుతమ్కెనదని ప్రపంచ శాస్త్రజ్ఞులంతా రామన్ ను అభినందించారు. అఖండ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందిన రామన్ కు ఎన్నో గౌరవ డాక్టరేట్లు లభించాయి. 1924 లో ఇంగ్లండ్ “రాయల్ సొస్కెటీ” సభ్యుడయ్యాడు. 1928 లో రామన్ కు “సర్” బిరుదు దక్కింది. 1947 లో ప్రతిష్ఠాత్మకమ్కెన “ఫ్రాంక్లిన్ మెడల్” లభించింది. తన అనన్య సామాన్య పరిశోధనా సామర్థ్యంతో ఫిజిక్స్ రంగంలో రామన్ ఎఫెక్ట్ కనుగొని చరిత్ర సృష్టించిన ఫిబ్రవరి 28 నే జాతీయ స్కెన్స్ దినోత్సవంగా జరుపు కొంటున్నాం. 1987 ఫిబ్రవరి నుండి ప్రతీ సంవత్సరం జాతీయ స్కెన్స్ దినోత్సవంగా భారత ప్రభుత్వం అధికారకంగా జరుపుతోంది. రామన్ నూటికి నూరుపాళ్ళు భారతీయునిగా ఈ గడ్డప్కెనే చదువుకొని, పరిశోధనలు జరిపి స్కెన్సులో శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పి భారత్ కు నోబెల్ సాధించి పెట్టారాయన. 1913 లో సాహిత్యంలో మనదేశం నుండి నోబెల్ బహుమతి పొందిన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ అనంతరం స్కెన్సు రంగంలో విజయ ఢంకా మ్రోగించిన అఖండ ప్రజ్ఞాశాలి రామన్ ఒక్కరే కావడం దేశానికి గర్వకారణం. రామన్ పరిశోధనలు స్కెన్సులో, పారిశ్రామిక రంగంలోనూ క్రొత్తపుంతలు త్రొక్కడానికి దారి తీసింది. శాస్త్ర రంగంలో రామన్ స్పెక్ట్రో స్కోపీ ఆవిర్భావానికి “భారతరత్న”, 1957 లో “లెనిన్ శాంతి బహుమతి” లభించాయి. కాంతి ప్రసరణప్కై జరిపిన పరిశోధనలకు “నోబెల్ బహుమతి” లభించింది. స్వాతంత్ర్యం రాగానే రామన్ కు మొట్టమొదటి నేషనల్ ప్రొఫెసర్ గా ప్రభుత్వం నియమించి గౌరవించింది. 1948 లో బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్కెన్స్ డ్కెరెక్టర్ గా రిట్కైరయ్యారు. దృష్టి, కాంతి, ధ్వని, వర్ణాలు, ద్రవాల తలతన్యత, ఖనిజాలు, డ్కెమండ్, క్రిస్టల్ తదితర అంశాలప్కై పరిశోధనలు జరిపిన సి.వి. రామన్ సుమారు 465 పరిశోధన పత్రాలను వెలువరించాడు. వాటిని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్కెన్స్ బెంగుళూరు వారు సేకరించి భద్రపరిచారు. 1949 లో బెంగుళూరులో రామన్ రీసెర్చి ఇన్స్టిట్యూట్ స్థాపించి, 1970 నవంబరు 27 న ఆయన మరణించే వరకూ, ఆ సంస్థలో పరిశోధనలు జరిపి, మన దేశంలో స్కెన్సు అభివృద్ధికి మార్గదర్శకు లయ్యారు. 1971 నవంబర్ 21 న సీ.వీ. రామన్ పోస్టేజి స్టాంపును భారత ప్రభుత్వం వెలువరించి ఆ మహా శాస్త్రజ్ఞుడిని గౌరవించింది.

# మరో డిప్యూటీ సీఎం

-మొదటిపేజీ తరువాయి

చెబుతున్నారు. ఎస్సీ వర్గం నుంచి భట్టివిక్రమార్క ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా ఉన్నారు. దామోదర్ రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ మంత్రులుగా కొనసాగుతున్నారు. బీసీల నుంచి పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ ఇప్పటికే మంత్రివర్గంలో ఉన్నారు. వీరికి అదనంగా మరొకరిని డిప్యూటీ సీఎంగా తీసుకుంటే బీసీలకు మరింత ప్రాధాన్యమిచ్చినట్టు అవుతుందని, ఎస్సీలతోపాటు బీసీలు కూడా ఓటుబ్యాంకుగా నిలుస్తారని అధిష్ఠానం అంచనా. ఈ క్రమంలో ప్రస్తుతం టీపీసీసీ చీఫ్‌గా ఉన్న మహేషకుమార్‌గౌడ్‌ను మంత్రివర్గంలోకి తీసుకుని డిప్యూటీ సీఎం హోదా కల్పించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే మహేషగౌడ్‌కు డిప్యూటీ సీఎం హోదా కల్పిస్తే.. టీపీసీసీకి కొత్త చీఫ్‌ను నియమించవచ్చునని చెబుతున్నారు.

**శాఖల్లో సమూల మార్పులు!**

స్థానిక ఎన్నికల తర్వాత మంత్రుల శాఖల్లో సమూలంగా మార్పులు ఉంటాయని కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. నిజానికి, మంత్రుల పనితీరుపై ఇప్పటికే ప్రగతి నివేదికలు అందించిన అధిష్ఠానం తదుపరి సమీక్ష నాటికి పనితీరు మెరుగుపరుచుకోవాలని లేదంటే చర్యలు తప్పవని పలువురికి స్పష్టం చేసింది. కానీ, మంత్రుల శాఖల్లో సమూలంగా మార్పులు తీసుకురావాలన్న నిర్ణయానికి అధిష్ఠానం వచ్చిందని అంటున్నారు. స్థానిక ఎన్నికల లోపు పనితీరు మెరుగుపరుచుకోకుంటే పునర్వ్యవస్థీకరణా చేపట్టి కొందరు మంత్రుల స్థానే కొత్తవారిని తీసుకోనున్నట్లూ చెబుతున్నారు. మరోపక్క, మంత్రివర్గంలో చోటు కోసం ఇప్పటికే కొందరు నేతలు ప్రయత్నాలు మొదలుపెట్టినట్టు సమాచారం. బీసీ కోటాలో ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల అయిలయ్య తమ వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారని తెలిసింది. చట్టసభల్లో సభ్యత్వం లేకున్నా అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చినట్లుగా.. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన తమకూ మంత్రివర్గంలో స్థానం కల్పించాలంటూ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమిపాలైన బీసీ నేతలు అధిష్ఠానాన్ని కోరుతున్నట్లు తెలుస్తోంది. ముషీరాబాద్ నుంచి పోటీ చేసి ఓటమిపాలైన అంజన్ కుమార్ యాదవ్, ఎల్బీనగర్ నుంచి పోటీ చేసి ఓడిపోయిన మధుయాష్కీగౌడ్ ఈ మేరకు ప్రయత్నాల్లో ఉన్నట్లు చెబుతున్నారు. ఎస్టీ లంబాడా కోటాలో ఎమ్మెల్యేలు బాలూ నాయక్, రామచంద్రునాయక్ కూడా తమ వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నట్టు వినికిడి.

# పత్తి కొనుగోళ్లపై నీలినీడలు

-మొదటిపేజీ తరువాయి

కొనుగోలు చేసే దళారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు.. అదే పత్తిని నోటిఫైడ్ జిన్నింగ్ మిల్లులకు మద్దతు ధరకు విక్రయించే ప్రక్రియ కొనసాగింది. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విజిలెన్స్ విభాగం దీనిని గుర్తించి, ఈ దందాలో భాగమైన సీసీఐ, రాష్ట్ర మార్కెటింగ్ శాఖ సిబ్బందిని సస్పెండ్ చేసింది. ఈ నేపథ్యంలో రైతు స్వయంగా మిల్లుకు వెళ్లి మద్దతు ధరకు పత్తిని విక్రయించేలా సీసీఐ నిబంధనలు విధించింది. ప్రతి రైతు 'కపాస్ కిసాన్'అనే యాప్‌లో తన వివరాలను నమోదుచేసుకొని, దాని ద్వారానే లావాదేవీలు సాగించాలని ఆదేశించింది. ఈ యాప్‌ను రైతులు వినియోగించలేరని దళారులు, మిల్లర్లు భావించినప్పటికీ, ఇప్పటికే 23 వేల మంది రైతులు యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.



**ఎకరాకు 7 క్వింటాళ్ల ఆంక్షలు అందుకే...**

దళారులు మార్కెట్‌లో తక్కువ ధరకు పత్తిని కొనుగోలు చేసి, రైతుల పాస్‌పుస్తకాలు, ఆధార్ కార్డుల ద్వారా ఎకరానికి 12 క్వింటాళ్ల చొప్పున పత్తిని సీసీఐ నోటిఫైడ్ సెంటర్లలో విక్రయించేవారు. ఒక రైతుకు ఐదెకరాల భూమి ఉంటే అందులో రెండెకరాల్లో పత్తి సాగు చేసినా, ఐదెకరాల్లో పత్తి సాగైనట్లు చూపి మాయ చేసేవారు. దీన్ని నివారించేందుకు సీసీఐ ఎకరాకు 7 క్వింటాళ్ల పత్తిని మాత్రమే కొనుగోలు చేయాలని ఆంక్షలు విధించింది. డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ స్టాటిస్టిక్స్ ఇచ్చిన అంచనాల మేరకు రాష్ట్రంలో కూడా సగటున ఎకరాకు 7 క్వింటాళ్ల పత్తి మాత్రమే దిగుబడి వస్తుందని తేల్చారు. ఈ మేరకు ఎకరాకు 7 క్వింటాళ్ల పత్తిని మాత్రమే కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు ప్రభుత్వానికి సీసీఐ తెలిపింది. ఈ నిర్ణయం మిల్లర్లకు అశనిపాతంగా మారింది.

**ఉమ్మడి జిల్లా పరిధిలోని మిల్లుల్లోనే విక్రయాలు**

రాష్ట్రంలో గతంలో పత్తి కొనుగోళ్లలో అనేక వింతలు చోటుచేసుకున్నట్టు విజిలెన్స్ విచారణలో తేలింది. ఆదిలాబాద్‌కు చెందిన రైతు కొత్తగూడెం, వరంగల్‌లో పత్తిని విక్రయించినట్లు జిన్నింగ్ మిల్లర్లు ఆధార్, పట్టా పాస్‌పుస్తకాలతో మాయజాలం చేశారు. దీంతో ఈసారి ఏ జిల్లా రైతులు ఆ జిల్లాలోని జిన్నింగ్ మిల్లుల్లోనే పత్తిని విక్రయించాలని సీసీఐ నిబంధన విధించింది. కొత్త జిల్లాల వారీగా ఈ విక్రయాలు జరగాలని తొలుత సీసీఐ నిర్ణయించగా, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు విజ్ఞప్తి మేరకు ఆ పరిధిని ఉమ్మడి జిల్లాకు పెంచారు. దీంతోపాటే అన్ని మిల్లుల్లో ఏకకాలంలో కొనుగోళ్లు జరపకుండా ఎల్%–%1, ఎల్%–%2, ఎల్%–%3 కింద ఒక్కో జిల్లాలో మిల్లులను 10 నుంచి 12 కేటగిరీలుగా విభజించారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు ఆయా జిల్లాల్లో సీసీఐ ఎల్%–%1గా ఎంపిక చేసిన మిల్లులకే తొలుత పత్తిని విక్రయించాల్సి ఉంటుంది. ఎల్%–%1 మిల్లుల సామర్థ్యం పూర్తయిన తరువాతే ఎల్%–%2కి, ఆ తరువాత ఎల్%–%3కి అలా ఎల్%–%12 వరకు మిల్లులను విభజించారు. రాష్ట్రంలో ఉన్న 322 మిల్లుల్లో ఇప్పటివరకు తెరుచుకున్నవి 220 కాగా, ఇందులో ఎల్%–%1 కింద ఎంపికైన మిల్లులు 117 మాత్రమే. రాష్ట్రంలో ఏ మిల్లులోనైనా పత్తిని దూది, గింజలుగా వేరు చేసేందుకు సీసీఐ చెల్లిస్తున్న మొత్తం ఒక బేల్‌కు రూ.1,440 అని, 322 మిల్లులు ఇదే ధరతో మిల్లింగ్ చేస్తున్నప్పుడు ఎల్%–%1, ఎల్%–%2, ఎల్%–%3 అంటూ విభజన ఎందుకని మిల్లర్లు ప్రశ్నిస్తున్నారు. అయితే, పారదర్శకత కోసమే ఈ విభజన అని సీసీఐ చెపుతోంది.

**మిల్లర్లను సముదాయించిన మంత్రి తుమ్మల**

సీసీఐ నిబంధనలతో మిల్లులను నడపలేమని యాజమాన్యాల సంఘం ప్రభుత్వానికి తేల్చి చెప్పింది. గురువారం నుంచే నిరవధికంగా అన్ని మిల్లులను మూసివేస్తామని సంఘం అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి ప్రకటించగా, బుధవారం రాత్రి వరకు సంఘం నాయకులతో మంత్రి తుమ్మల, మార్కెటింగ్ అధికారులు చర్చలు జరిపి ఆంక్షలను ఎత్తివేసేలా కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో బంద్ వాయిదా పడింది. కాగా, సీసీఐ నిబంధనలతో ఆదాయంపై దెబ్బ పడిందని భావిస్తున్న మిల్లర్లు త్వరలోనే మరోసారి అల్టిమేటం ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు.

# ఎమ్మెల్యేల అనర్హతపై మలివిడత విచారణ

-మొదటిపేజీ తరువాయి

కేపీ వివేకానంద్‌కు న్యాయవాదులు పలు ప్రశ్నలు సంధించారు. వివేకానంద్ రాజకీయ ప్రస్థానం, ఆయన కుటుంబ రాజకీయ నేపథ్యంపై ప్రశ్నించినట్లు తెలిసింది. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై పిటిషన్ దాఖలు చేసేందుకు బీఆర్ఎస్ అనుమతి తీసుకున్నారా అని అడిగినట్లు సమాచారం. తాము పార్టీలో మౌఖికంగా చర్చించుకున్నాకే ఫిర్యాదు చేశామని వివేకానంద్ సమాధానం ఇచ్చినట్లు తెలియవచ్చింది.

పార్టీ మారినట్లు భావిస్తే ఎందుకు షోకాజ్ నోటీసు ఇవ్వలేదనే ప్రశ్నకు బదులుగా ఫిరాయింపు ఎమ్మెల్యేలు అప్పటికే కాంగ్రెస్‌లో చేరిన విషయాన్ని ఆయన గుర్తుచేసినట్లు సమాచారం. తెల్లం వెంకటరావు, డాక్టర్ సంజయ్ పార్టీ మారినట్లుగా వివేకానంద్, జగదీశ్‌రెడ్డి ఇచ్చిన ఆధారాలపై న్యాయవాదులు పలు కోణాల్లో ప్రశ్నలు వేసినట్లు సమాచారం. తెల్లం వెంకటరావు శాసనమండలి పట్టభద్రుల ఎన్నికలో కాంగ్రెస్ సమన్వయకర్తగా వ్యవహరించారని పీసీసీ చీఫ్ జారీ చేసిన ఉత్తర్వుల కాపీని వివేక్ అందజేయగా సర్టిఫైడ్ కాపీ ఉందా అని న్యాయవాదులు ప్రశ్నించినట్లు తెలిసింది. డాక్టర్ సంజయ్ విషయంలోనూ జగదీశ్‌రెడ్డి సమర్పించిన ఆధారాలపైనా ప్రతివాదుల న్యాయవాదులు పలు ప్రశ్నలు వేసినట్లు తెలియవచ్చింది.



**నేడు మరో ఇద్దరు ఎమ్మెల్యేలు హాజరు**

బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డిపై జగదీశ్‌రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై కల్వకుంట్ల సంజయ్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై శుక్రవారం విచారణ జరగనుంది. పిటిషనర్లుగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేల క్రాస్ ఎగ్జామినేషన్ అనంతరం విచారణ వాయిదా పడనుంది. తిరిగి ఈ నెల 12, 13 తేదీల్లో ప్రతివాదులుగా ఉన్న ఎమ్మెల్యేలను పిటిషనర్ల తరఫు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామినేషన్ చేయనున్నారు. ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిపై బీఆర్ఎస్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై స్పీకర్ గత నెలలో విచారణ జరపగా మరో ఇద్దరు ఎమ్మెల్యేలైన కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై అనర్హత పిటిషన్లకు సంబంధించి ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

## నిర్లక్ష్యం వద్దు..

-మొదటిపేజీ తరువాయి

పాటు వేర్వేరు సంస్థల నుంచి క్షేత్రస్థాయిలో నిర్వహించిన సర్వేలను తెప్పించుకొని అధ్యయనం చేసినట్లు చెప్పారు. అనంతరం ఒక్కో మంత్రితో సీఎం విడిగా సమావేశమై క్షేత్రస్థాయి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ సమావేశంలో మంత్రులు, పార్టీ నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి 4 రోజుల ప్రచార టైంటేబుల్ ఇచ్చారు. గెలుపుపై ధీమా ఉన్నప్పటికీ మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నేతలు, క్షేత్రస్థాయిలో ఇంటింటి ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఎన్నికల ప్రచారం పూర్తయ్యే వరకు ఎవరికి కేటాయించిన డివిజన్లలో వారు ఉండాలని స్పష్టం చేశారు. ఉదయం 5 గంటలకే నియోజకవర్గంలోని పార్కులకు వెళ్లి మార్నింగ్ వాక్‌కు వచ్చే వారిని కలవాలని.. ఉదయమంతా బస్తీలు, కాలనీల్లో పర్యటించి మధ్యాహ్న భోజనం తర్వాత తిరిగి 4 గంటలకు ప్రచారం ప్రారంభించి రాత్రి దాకా ఇంటింటి ప్రచారం కొనసాగించాలని సూచించారు. శుక్రవారం నుంచి మరింత విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. బస్తీలు, కాలనీల్లో పాదయాత్రలు చేయకుండా ఇంటింటికీ వెళ్లి ఓటర్లను నేరుగా కలవాలని సూచించారు.

జూబ్లీహిల్స్‌లో ముస్లిం ఓటర్లతోపాటు స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న బీసీ ఓటర్ల మద్దతు కాంగ్రెస్‌కే లభిస్తుందని సీఎం రేవంత్ ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలోని మహబూబ్‌నగర్, నల్లగొండ, వరంగల్ తదితర ప్రాంతాల నుంచి వలస వచ్చి జీవనం సాగిస్తున్న ఓటర్ల సంఖ్య జూబ్లీహిల్స్‌లోని మురికివాడల్లో అధికంగా ఉన్నందున బస్తీలపై దృష్టి పెట్టాలన్నారు.

## గిగ్ వర్కర్లకు కనీస వేతనాలు..!

**12న మంత్రిమండలి ముందుకు బిల్లు**

**కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి**

హైదరాబాద్

రాష్ట్రంలో గిగ్ వర్కర్ల సంక్షేమం, రక్షణతో పాటు సామాజిక భద్రత కల్పించేందుకు త్వరలో ప్రత్యేక చట్టం తీసుకురానున్నట్లు కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. గురువారమిక్కడ సచివాలయంలో అగ్రిగేటర్లు, గిగ్ వర్కర్లు, కార్మిక సంఘాలతో ఆయన సమీక్ష నిర్వహించారు. "గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం రూపొందించిన బిల్లును ఈనెల 12న మంత్రిమండలి సమావేశంలో ఆమోదం పొందిన తర్వాత శాసనసభలో ప్రవేశపెడతాం. సభ్యుల ఆమోదం పొందాక.. చట్టం తీసుకువచ్చి గిగ్ వర్కర్లను ఆదుకుంటాం. కార్మికుల కోసం బిల్లులో ఏమైనా మార్పులు, చేర్పులు చేయాల్సి ఉంటే ఆ విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుంది. చట్టంలో గిగ్ వర్కర్లకు కనీస వేతనాలు ఏ విధంగా ఇవ్వాలో సమీక్షిస్తున్నాం. ఈ విషయమై అగ్రిగేటర్లతో మాట్లాడి ఓ నిర్ణయానికి వస్తాం. చట్టం అమల్లోకి వచ్చాక..మార్పులు చేయాల్సి ఉంటే ఆ మేరకు చర్యలు తీసుకుంటాం" అని వివేక్ తెలిపారు.

## తక్షణమే బకాయిలు చెల్లించండి



హైదరాబాద్

రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పనులు చేస్తున్న కాంట్రాక్టర్లకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే చెల్లించాలని బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బీఏఐ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. లేనిపక్షంలో డిసెంబరు 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖల పరిధిలో జరుగుతున్న పనులను నిలిపి వేస్తామని ప్రకటించింది. ఈ మేరకు బీఏఐ జాతీయ ఉపాధ్యక్షుడు డీవీఎన్ రెడ్డి, రాష్ట్ర చైర్మన్ సురేందర్ విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో గతంలో చేసిన పనులతో పాటు ప్రస్తుతం కొనసాగిస్తున్న పనులకు సంబం?ధించిన బిల్లులను ప్రభుత్వం చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చిన్న, మధ్య తరహా కాంట్రాక్టర్లు ఆస్తులను తాకట్టు పెట్టి రుణాలు తెచ్చి మరీ పనులను పూర్తి చేశారని, ఏళ్ల తరబడి బకాయిలు విడుదల కాకపోవడంతో వారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు తాళలేక కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే పూర్తయిన పనులు, ప్రస్తుతం కొనసాగుతున్న పనుల బిల్లుల చెల్లింపునకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, అప్రాధాన్య పనులను ముందస్తుగా ముగించి తుది బిల్లులు సిద్ధం చేయాలని కోరారు. ప్రాధాన్య ప్రాజెక్టుల జాబితాను ఖరారు చేసి, ఆయా పనులకు నిధులను సమయానికి విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో చేపట్టిన అప్రాధాన్య పనుల్లో కొన్ని పూర్తి కాలేదని, ఇంకా కొన్ని కొనసాగుతున్నాయని, ఇలాంటి వాటికి సంబంధించి రూ.12 వేల కోట్ల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ మరో రూ.6 వేల కోట్లు పెండింగ్‌లో పడిపోయాయన్నారు. ఆయా పనులను త్వరగా పూర్తి చేసి, కాంట్రాక్టర్లకు మొత్తం రూ.18 వేల కోట్లను చెల్లించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇవే అంశాలపై ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఆర్థిక శాఖల ముఖ్య కార్యదర్శులతో పాటు బీఏఐ ప్రతినిధులతో ఈ నెలాఖరులోగా సంయుక్త సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ మేరకు అర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఆర్థిక శాఖల ముఖ్య కార్యదర్శులకు గురువారం వినతి పత్రాలు అందజేశామని తెలిపారు.

## ఐపీఎస్ విశాల్‌గున్నికేసు విచారణ11కు వాయిదా

అమరావతి




ఐపీఎస్ అధికారి విశాల్ గున్ని సస్పెన్షన్‌ను ఉత్తర్వులను రద్దు చేయడంతో పాటు తక్షణం విధుల్లోకి తీసుకొని ఆయనకు పోస్టింగ్ ఇవ్వాలని క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం హైకోర్టు విచారణ జరిపింది. విచారణ ప్రారంభమైన వెంటనే ప్రభుత్వ న్యాయవాది జీవీఎల్ మూర్తి స్పందిస్తూ... 'ప్రస్తుత కేసులో అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపిస్తారు. విచారణను వాయిదా వేయాలి' అని కోరారు. అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తులు జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ తుహిన్ కుమార్‌తో కూడిన ధర్మాసనం పిటిషన్‌పై విచారణను నవంబరు 11కి వాయిదా వేసింది.

# తన కాన్వాయ్‌పై ఆర్జేడీ మద్దతుదారులు దాడి చేశారు

**పాట్నా :** బీహార్‌లో తొలి దశ పోలింగ్ కొనసాగుతుండగా, లఖిసరాయ్ నియోజకవర్గంలో తన కాన్వాయ్‌పై ఆర్జేడీ మద్దతుదారులు దాడి చేశారని బీహార్ ఉప ముఖ్యమంత్రి విజయ్ కుమార్ సిన్హా ఆరోపించారు. ఆర్జేడీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఆటవిక రాజ్యం తప్పదనడానికి ఈ ఘటనే నిదర్శనమని ఆయన అన్నారు.తన కాన్వాయ్‌పై చెప్పులు, ఆవు పేడ విసిరారని, రాళ్లతోనూ దాడి చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్జేడీ కార్యకర్తలు పోలింగ్ బూత్‌ను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించారని ఆయన పేర్కొన్నారు. దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఉప ముఖ్యమంత్రి ఆరోపించారు. ఈ విషయంపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని విజయ్ కుమార్ సిన్హా మీడియాతో చెప్పారు.ఈ ఉదయం అదే నియోజకవర్గంలో ఓటు హక్కు వినియోగించుకున్న విజయ్ సిన్హా ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని పిలుపునిచ్చారు. మరోవైపు, ఈ పరిణామంపై ఎన్నికల సంఘం స్పందించింది. ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాష్ట్ర డీజీపీని ఆదేశించినట్లు ఈసీ అధికారులు వెల్లడించారు.



**జంగల్ రాజా పరిపాలను వద్దు**

బీహార్ ఎన్నికల సందర్భంగా అరారియాలో జరిగిన ర్యాలీలో ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రసంగం చేశారు. మహా కూటమిపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్–ఆర్జేడీ కూటమికి దేశ భద్రత గురించి మాత్రమే కాకుండా దాని విశ్వాసం గురించి కూడా ఎటువంటి ఆందోళన లేదని ఆయన అన్నారు. మన సంస్కృతి, విశ్వాసాన్ని అగౌరవ పరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీహార్ ఎన్నికల సందర్భంగా అరారియాలో జరిగిన ర్యాలీలో ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రసంగం చేశారు. మహా కూటమిపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్–ఆర్జేడీ కూటమికి దేశ భద్రత గురించి మాత్రమే కాకుండా దాని విశ్వాసం గురించి కూడా ఎటువంటి ఆందోళన లేదని ఆయన అన్నారు. మన సంస్కృతి, విశ్వాసాన్ని అగౌరవపరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాహుల్ గాంధీ పేరు చెప్పకుండానే, కాంగ్రెస్ నాయకులు బీహార్‌కు వచ్చి ఛఠ్ మైయా పూజను డ్రామా అని పిలుస్తారని ప్రధాని మోదీ అన్నారు. ఇది ఛఠ్ మైయాను అవమానించడం కాదా? ఇది మన విశ్వాసాన్ని అవమానించడమే అన్నారు. ఇలాంటి విషయాలు చెప్పినప్పుడు, ఆర్జేడీ ఎందుకు మౌనంగా ఉంటుంది. కుంభమేళా సమయంలో స్నానం చేయడాన్ని ఇదే కాంగ్రెస్ నాయకులు ఎగతాళి చేసేవారని ప్రధాని మోదీ అన్నారు. రామాలయ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తారు. వారికి రాముడిపై నమ్మకం లేదు. వారికి విశ్వాసం లేదు. రామ్‌లాల ప్రాణ ప్రతిష్ఠకు హాజరు కాలేదు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్ నేతలు రాముడిని ద్వేషిస్తారని ప్రధాని మోదీ ధ్వజమెత్తారు. "రాముడి ఆలయం ఎక్కడ నిర్మించామో, అక్కడ నిషాద్ రాజ్ కు కూడా ఒక ఆలయం ఉంది. వాల్మీకికి కూడా ఒక ఆలయం ఉంది. మాతా శబరికి కూడా ఒక ఆలయం ఉంది. రాముడిపై కోపం ఉంటే, వారి వద్దకు వెళ్లకండి, కానీ కనీసం ఇతర ప్రదేశాలకు అయినా వెళ్లండి" అని ప్రధాని మోదీ హితబోధ చేశారు.బహిరంగ సభలో ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, "ఈరోజు మొదటి దశ పోలింగ్ జరుగుతోంది. బీహార్ అంతటా సోషల్ మీడియాలో అద్భుతమైన చిత్రాలు వెల్లువెత్తుతున్నాయి. ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలు ఏర్పడుతున్నాయి. బీహార్ యువతలో అపూర్వమైన ఉత్సాహం ఉంది. ఇంకా ఓటు వేయని వారు, ఇళ్లను వదిలి బయటకు రాని వారు వీలైనంత త్వరగా ఓటు వేయాలని వినయంగా అభ్యర్థిస్తున్నాను. బీహార్ అంతటా ఒకే గొంతు ప్రతిధ్వనిస్తుంది.. అదే ఎన్డీఏ ప్రభుత్వం మరోసారి " అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.1990 నుండి 2005 వరకు 15 సంవత్సరాలు "జంగల్ రాజ్" బీహార్‌ను పాలించిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. "జంగల్ రాజ్" బీహార్‌ను నాశనం చేసిందని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని నడపడం పేరుతో, బీహార్ ప్రజలను దోచుకున్నారు. ఆ 15 సంవత్సరాల జంగిల్ రాజ్ కాలంలో బీహార్‌లో ఎన్ని ఎక్స్‌ప్రెస్‌వేలు నిర్మించారు? సున్నా." అని అన్నారు. " కొన్ని రోజుల క్రితం, కాంగ్రెస్ ? ఆర్జేడీ వైరాన్ని బయటపెట్టాను. కాంగ్రెస్ తన ఉప ముఖ్యమంత్రి అభ్యర్థిని ఆర్జేడీకి వ్యతిరేకంగా నిలబెట్టింది. వారు మీడియా ఇంటర్వ్యూలు ఇస్తూ ఆర్జేడీ జంగిల్ రాజ్‌ను బయటపెడుతున్నారు. ఈ జంగిల్ రాజ్ కింద దళితులు, మహాదళితులు, చాలా వెనుకబడిన వర్గాలు ఎక్కువగా నష్టపోయాయని చెబుతున్నారు. ఎన్నికలు ఇప్పుడే జరిగాయి. ఫలితాలు వెలువడే నాటికి, వారు ఒకరినొకరు గొడవలతో విడిపోతారు." అని ప్రధాని మోదీ జోస్యం చెప్పారు.

# ముఖ్యమంత్రి మార్పు వార్తలపై మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసిన డీకే శివకుమార్!

కర్నాటకలో గత కొద్దికాలంగా ముఖ్యమంత్రి మార్పుపై పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్నది. త్వరలోనే డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారని పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. నవంబర్‌లో విప్లవం పేరుతో వస్తున్న ఊహాగానాలను కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తోసిపుచ్చారు. నవంబర్, డిసెంబర్‌లో విప్లవం ఉండదని.. 2028లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు మాత్రమే జరుగుతుందన్నారు. తాను పార్టీకి క్రమశిక్షణ కలిగిన సైనికుడినని.. సీఎం సిద్ధరామయ్యతో కలిసి పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉంటానన్నారు. ఇటీవల సీఎం మార్పు జరిగే అవకాశం ఉందని.. దీన్ని కొందరు నవంబర్ విప్లవం అంటూ వ్యాఖ్యానించారు. దీనిపై శివకుమార్ స్పందిస్తూ.. తాను ఎవరినీ కలవబోవడం లేదని.. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై ఎలాంటి చర్చ జరుగలేదన్నారు. ఇది ముఖ్యమంత్రి హక్కని.. పార్టీ ఏది నిర్ణయించినా అదే జరుగుతుందన్నారు. పార్టీ ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటారని చెబితే.. ఆయన అలాగే ఉంటారని.. ఆయన పదేళ్లు, పదిహేనేళ్లు ఉండాలనుకుంటే అన్ని సంవత్సరాలు కొనసాగుతారన్నారు. మీడియాలో వస్తున్న ఊహాగానాలను ఆయన తోసిపుచ్చారు. నవంబర్, డిసెంబర్, జనవరిలో విప్లవం రాదని.. 2028లో కాంగ్రెస్ తిరిగి వచ్చినప్పుడు ఆ విప్లవం జరుగుతుందన్నారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై ప్రశ్నించగా.. ఢిల్లీ హైకమాండ్ దీనిపై నిర్ణయం తీసుకుంటుందని శివకుమార్ వ్యాఖ్యనించారు. ఇదిలా ఉండగా.. ఇటీవల సిద్ధరామయ్య ఇటీవల తన ఐదేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేస్తానని, అయితే తుది నిర్ణయం పార్టీదేనని స్పష్టం చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత.. సీఎం పదవి కోసం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ పోటీపడ్డ విషయం తెలిసిందే. సిద్ధరామయ్య, డీకే శివకుమార్ చెరో రెండున్నరేళ్లు సీఎంగా కొనసాగే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి.



# పాకిస్థాన్ కు వ్యతిరేకంగా పీఓకేలో జెన్ జీ నిరసనలు

పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో పరిస్థితులు మరోసారి ఉద్రిక్తంగా మారాయి. గత నెలలో పన్నులు, సబ్సిడీల కోసం జరిగిన హింసాత్మక ఆందోళనలు సద్దుమణగక ముందే.. ఇప్పుడు విద్యార్థులు రోడ్డెక్కారు. విద్యా సంస్కరణలు, అధిక ఫీజులకు వ్యతిరేకంగా 'జెన్–జీ' యువతరం ప్రారంభించిన ఈ నిరసనలు హింసాత్మకంగా మారడంతో స్థానికంగా తీవ్ర గందరగోళం నెలకొంది. ముజఫరాబాద్‌లోని విశ్వవిద్యాలయా ల్లో ఈ నిరసనలు ప్రారంభమయ్యాయి. సెమిస్టర్ ఫీజుల పేరుతో ప్రతి 3–4 నెలలకు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని యూనివర్సిటీ విద్యార్థులు ఆరోపిస్తున్నారు. మరోవైపు, ఇంటర్మీడియట్ విద్యార్థులు కూడా ఈ ఆందోళనల్లో పాల్గొన్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన డిజిటల్ అసెస్‌మెంట్ సిస్టమ్ (ఈ–మార్కింగ్) వల్లే అక్టోబర్ 30న విడుదలైన మొదటి సంవత్సరం ఫలితాల్లో తమకు ఊహించిన దానికంటే తక్కువ మార్కులు వచ్చాయని వారు మండిపడుతున్నారు. కొందరైతే పరీక్షలకు హాజరుకాని విద్యార్థులు కూడా పాస్ అయ్యారని ఆరోపించడం గమనార్హం. శాంతియుతంగా జరుగుతున్న ఈ నిరసనలు ఇటీవల హింసాత్మకంగా మారాయి. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై గుర్తుతెలియని వ్యక్తి కాల్పులు జరపడంతో పరిస్థితి అదుపుతప్పింది. ఆగ్రహించిన విద్యార్థులు టైర్లకు నిప్పుపెట్టి, విధ్వంసానికి పాల్పడ్డారు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ పరిణామాలు ఇటీవల నేపాల్, బంగ్లాదేశ్‌లలో జరిగిన విద్యార్థి ఉద్యమాలను గుర్తుచేస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో విద్యార్థుల ఆందోళనలతోనే షేక్ హసీనా ప్రభుత్వం కుప్పకూలింది. ఈ ఏడాది నేపాల్‌లోనూ విద్యార్థి ఉద్యమ తీవ్రతకు కేపీ ఓలీ సర్కారు రాజీనామా చేయాల్సి వచ్చింది. ప్రస్తుతం పీఓకేలో యువత పెద్ద ఎత్తున రోడ్లపైకి రావడం షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి కొత్త తలనొప్పిగా మారింది. ఇప్పటికే ప్రధాని షరీఫ్, ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌లపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈ ఆందోళనలు ఎలాంటి మలుపు తీసుకుంటా యోనన్న ఆసక్తి నెలకొంది.



## అదానీ విద్యుత్తు ఒప్పందంలో రూ. 62 వేల కోట్ల కుంభకోణం

**బీహార్‌లో సొంత ప్రభుత్వంపై బీజేపీ నేత ఆర్‌కే సింగ్ ఆరోపణ**

**సీబీఐ దర్యాప్తునకు డిమాండ్**

న్యూఢిల్లీ

కేంద్ర విద్యుత్తు శాఖ మాజీ మంత్రి, బీజేపీ నాయకుడు ఆర్‌కే సింగ్ బీహార్‌లోని తన సొంత ప్రభుత్వంపైనే సంచలన ఆరోపణలు చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మాజీ ఐఏఎస్ అధికారి కూడా అయిన ఆర్‌కే సింగ్ చేసిన ఈ ఆరోపణలు రాజకీయ దుమారాన్ని రేపాయి. రాష్ట్ర విద్యుత్తు రంగంలో రూ. 62,000 కోట్ల అవినీతి కుంభకోణం జరిగినట్లు సింగ్ ఆరోపించారు. చాలా ఎక్కువ ధరలకు ఓ ప్రైవేట్ కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన విద్యుత్తు శాఖ ఒప్పందం కుదర్చుకుందని, దీని వల్ల రాష్ట్ర ఖజానాకు భారీ స్థాయిలో ఆర్థిక నష్టాలు చేకూరాయని బీహార్‌లోని అర్రాహ్‌కు చెందిన మాజీ ఎంపీ బీపీ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆరోపించారు. ఇది చాలా పెద్ద కుంభకోణం. యూనిట్‌కి రూ. 6.075 చొప్పున విద్యుత్తు శాఖ చెల్లించే విధంగా అదానీతో బీహార్ ప్రభుత్వం 25 సంవత్సరాలకు ఒప్పందం కుదుర్చుకుంది. అధిక ధరలకు విద్యుత్తు ప్లాంట్‌ను నెలకొల్పేందుకు అదానీ భారీ స్థాయిలో డబ్బు ముట్టచెప్పారు అని సింగ్ ఆరోపించారు. వచ్చే రెండు దశాబ్దాలకుపైగా భారీ లాభాలను కంపెనీ గడించగలదని ప్రభుత్వం అదానీ కంపెనీకి హామీ ఇచ్చిందని, రాష్ట్ర వినియోగదారులపై కృత్రిమంగా అధిక చార్జీలు విధిస్తామని కూడా ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఆయన ఆరోపించారు. ప్రజలపై యూనిట్‌కి రూ. 1.41 చొప్పున అదనపు భారం వేస్తున్నారని, ఇది రూ. 62,000 కోట్ల కుంభకోణమని ఆయన చెప్పారు. దీనిపై సీబీఐ దర్యాప్తు జరగాలని డిమాండు చేశారు. అయితే ఈ ఇంటర్వ్యూను ఎక్స్‌లో పోస్టు చేసిన ఏబీపీ న్యూస్ కొన్ని గంటలకే దీన్ని తొలగించడం చర్చనీయాంశమైంది. ఈ పోస్టును తొలగించడంపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆర్‌కే సింగ్ ప్రకారం బీహార్ ప్రభుత్వానికి, అదానీ కంపెనీకి మధ్య కుదిరిన ఒప్పందం మేరకు ఏడాదికి రూ. 2,500 కోట్ల మేరకు చెల్లింపులు జరుగుతాయి. ఇది 25 ఏళ్లకు దాదాపు రూ. 62,000 కోట్లు ఉంటాయి. రాష్ట్ర విద్యుత్ శాఖలోని పలువురు సీనియర్ అధికారులు విద్యుత్తు ఒప్పందం ముసుగులో అవినీతికి పాల్పడినట్లు సింగ్ ఆరోపించారు.

## రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు ఒక మహిళ స్వేచ్ఛగా ఆయనను ప్రశ్నించింది

తన తండ్రి రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ప్రజలందరికీ అందుబాటులో ఉండేవారని, ఆయనను నేరుగా ప్రశ్నించే స్వేచ్ఛ ఉండేదని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ అన్నారు. బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ, తనకు పది, పన్నెండేళ్ల వయస్సు ఉన్నప్పుడు అమేథిలో ఒక మహిళ తన తండ్రిని నిలదీసిందని గుర్తు చేసుకున్నారు. ప్రధానమంత్రి అయ్యాక తమకు కుళాయి ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారని, మీరు ఇంకా దానిని అమలు చేయలేదని, కాబట్టి మీకు ఓటు వేయబోమని ఒక మహిళ నిలదీసిందని తెలిపారు. ఒక దేశ ప్రధానమంత్రితో ఒక గ్రామ మహిళ అలా మాట్లాడారని అన్నారు. రాజీవ్ గాంధీతో అలా మాట్లాడుతున్నందుకు ఆమె ఏమాత్రం భయపడలేదని అన్నారు. కానీ ఈ రోజు ప్రతి ఒక్కరు భయపడాల్సి వస్తోందని విమర్శించారు. ప్రస్తుతం ప్రజలు హక్కుల గురించి మాట్లాడితే పోలీసులు కొట్టే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. అవసరమైతే అధికారులు మీ నోరు కూడా మూయిస్తారని, కానీ ఆ రోజుల్లో అలా లేదని పేర్కొన్నారు. మన దేశ రాజకీయాలకు మహాత్మాగాంధీ పునాది వేశారని, అందులో ప్రజలే సుప్రీం అని వెల్లడించారు. బీహార్ ఎన్నికలు ఎలాంటి అవకతవకలు లేకుండా జరిగితే ఎన్డీయే అధికారాన్ని కోల్పోతుందని జోస్యం చెప్పారు. బీహార్‌లో 65 లక్షల ఓటర్లను తొలగించారని ఆరోపించారు. హర్యానాలో 25 లక్షల నకిలీ ఓట్లను అదనంగా జోడించారని విమర్శించారు.

## ఒక తరం భవితను నాశనం చేశారు

**పట్నా:** 'బిహార్‌లో 15 ఏళ్ల ఆటవిక పాలనలో.. ఎన్ని ఎక్స్‌ప్రెస్‌వేలు నిర్మించారు?.. జీరో. కోసి నదిపై ఎన్ని వంతెనలు నిర్మించారు?.. జీరో. ఎన్ని పర్యాటక సర్క్యూట్‌లు అభివృద్ధి చేశారు?.. జీరో. యువతకు ఎన్ని క్రీడా సముదాయాలు నిర్మించారు?.. జీరో. ఎన్ని వైద్య కళాశాలలు వచ్చాయి?.. జీరో.. ఐఐటీ, ఐఐఎం కూడా జీరో'.. ఒక తరం భవిష్యత్తును ఆర్జేడీ నేతలు బుగ్గిపాలు చేశారు'.. అని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం అరారియా(బీహార్)లో జరిగిన ఎన్నికల ర్యాలీలో పేర్కొన్నారు. ఇప్పుడు బిహార్‌లోని అన్నివైపుల నుంచి ఒకే ఒక మాట వినిపిస్తున్నదని అది 'మరోమారు ఎన్డీఏ సర్కార్' అని అన్నారు. మొదటి దశ పోలింగ్‌లో బీహార్ ఓటర్లు అభివృద్ధి కోసం ఓటు వేస్తారని, చొరబాటుదారులను గుర్తించి, వెనుకను పంపుతారన్నారు. ఆర్జేడీ–కాంగ్రెస్ కూటమి.. చొరబాటుదారులను అక్రమంగా భారత పౌరులుగా మార్చడానికి ప్రయత్నిస్తోందని ప్రధాని ఆరోపించారు. ఆర్జేడీ జంగిల్ రాజ్.. బిహార్‌పై దాడి చేసిందని, జంగిల్ రాజ్ అంటే. పిస్టల్, క్రూరత్వం, అవినీతి దుర్మార్గపు పాలన అని అన్నారు. తొలి దశ ఓటింగ్ గురించి ప్రధాని మోదీ మాట్లాడుతూ, రాష్ట్రంలోని పలు మూలల నుండి సోషల్ మీడియాలో పలు ఫొటోలు వస్తున్నాయని అన్నారు. ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద పొడవైన క్యూలు కనిపిస్తున్నాయని, మహిళలు ఓటు వేసేందుకుపెద్ద సంఖ్యలో వస్తున్నారన్నారు. బిహార్ యువతలో ఉత్సాహంతో ఉందన్నారు. ఓటర్లంతా ఓటు వేయాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఒకే రైల్వే ట్రాక్‌పై మూడు రైళ్లు!

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బిలాస్‌పూర్?లో ఒకే ట్రాక్‌పై మూడు రైళ్లు రావడంతో అక్కడ ఉన్నవారంతా భయాందోళనలకు గురయ్యారు. కొన్ని రోజుల క్రితం ఇదే రాష్ట్రంలో గూడ్స్ రైలును ప్యాసింజర్ రైలు ఢీకొన్న ఘటనలో లోకోపైలట్‌తో సహా 11 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మూడు రైళ్లు ఒకే ట్రాక్‌పైకి రావటం కలవరపాటుకు గురిచేసింది. కోట్మి సోనార్, జైరాంనగర్ స్టేషన్ల మధ్య ఉన్న ట్రాక్‌పై ఒకేసారి రెండు గూడ్స్ రైళ్లు, ఒక ప్యాసింజర్ రైలు వచ్చాయి. అది గమనించిన ప్యాసింజర్ రైలు లోకో పైలట్ వెంటనే రైలును ఆపేశాడు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ప్యాసింజర్ రైలు కదులుతూ ఉండగా ఈ సంఘటన జరిగింది. ట్రాక్‌పై ప్యాసింజర్ రైలు ఉండగా, హఠాత్తుగా ముందు నుంచి ఒకటి, వెనుక నుంచి ఒకటి గూడ్స్ రైళ్లు ట్రాక్ పైకి వచ్చాయి. ఇది గమనించిన ప్యాసింజర్ రైలు ప్రయాణికులు భయానికి గురయ్యారు. లోకోపైలట్ అప్రమత్తమై రైలును నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది.

## 8న వారణాసికి ప్రధాని.. మరో 4 వందేభారత్ రైళ్ల ప్రారంభం

దిల్లీ

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ నెల 8న వారణాసిలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా 4 కొత్త వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రారంభించనున్నారు. ఈ రైళ్లు బనారస్–ఖజురహో, లఖ్‌నవూ–సహరన్‌పుర్, ఫిరోజ్‌పుర్–దిల్లీ, ఎర్నాకుళం–బెంగళూరు మార్గాల్లో నడవనున్నాయి. నవంబర్ 8న ఉదయం 8.15 గంటలకు వారణాసిలో ప్రధాని ఈ రైళ్లకు జెండా ఊపి ప్రారంభించనున్నారు. భారత రైల్వే ఆధునికీకరణలో ఇది మరో ముఖ్యమైన మైలురాయిగా నిలవనుందని ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎంఓ) ప్రకటన విడుదల చేసింది. బనారస్–ఖజురహో వందే భారత్ రైలు వారణాసి, ప్రయాగ్‌రాజ్, చిత్రకూట్ వంటి ఆధ్యాత్మిక కేంద్రాల మీదుగా ఖజురహోకు చేరుకుంటుంది. దీని ద్వారా ప్రస్తుతం ఉన్న ప్రత్యేక రైళ్లతో పోలిస్తే దాదాపు 2 గంటల 40 నిమిషాల ప్రయాణ సమయం ఆదా కానుంది. లఖ్‌నవూ–సహరన్‌పుర్ వందే భారత్ రైలు సీతాపూర్, షాజహాన్‌పూర్, బరేలీ, మొరాదాబాద్, బిజ్నోర్ మీదుగా సహారన్‌పుర్ చేరుకుంటుంది. దాదాపు 7 గంటల 45 నిమిషాల్లో ప్రయాణం పూర్తి చేస్తుంది.

# బిజినెస్

## రూ. 49,456 కోట్ల లాభాలను నమోదు చేసిన పీఎస్‌బీలు




ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ప్రభుత్వ రంగ బ్యాంకులు(పీఎస్‌బీ) రికార్డు స్థాయిలో లాభాలను సాధించాయి. మొత్తం 12 పీఎస్‌బీల్లో రెండు మాత్రమే క్షీణతను చూశాయి. స్టాక్ ఎక్స్ఛేంజీల ప్రకారం, సమీక్షించిన త్రైమాసికంలో పీఎస్‌బీలు రూ. 49,456 కోట్ల లాభాలను నమోదు చేశాయి. ఇది గతేడాది సెప్టెంబర్ త్రైమాసికంలో వెల్లడించిన లాభాల కంటే 9 శాతం ఎక్కువ. గతేడాది ఇదే సమయంలో 12 పీఎస్‌బీలు రూ. 45,547 కోట్ల లాభాలను ఆర్జించాయి. మొత్తం లాభాల్లో మార్కెట్ లీడర్ ఎస్‌బీఐ రూ. 20,160 కోట్ల లాభాలను నమోదు చేసింది. ఇది గతేడాది కంటే 10 శాతం ఎక్కువ. ఆ తర్వాత ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అత్యధికంగా 58 శాతం వృద్ధితో రూ. 1,226 కోట్లు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 33 శాతం ఎక్కువగా రూ. 1,213 కోట్ల లాభాలను చూశాయి. మిగిలిన వాటిలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ 23 శాతం చొప్పున లాభాల వృద్ధిని చూశాయి. కెనరా బ్యాంక్ 19 శాతం, పంజాబ్ నేషనల్ బ్యాంక్ 14 శాతం, ఇండియన్ బ్యాంక్ 12 శాతం, బ్యాంక్ ఆఫ్ ఇండియా 8 శాతం, యూకో బ్యాంక్ 3 శాతం లాభాల వృద్ధిని చూశాయి. ఇక, బ్యాంక్ ఆఫ్ బరోడా 8 శాతం, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 10 శాతం లాభాల క్షీణతను చూశాయి.

## జూలై-సెప్టెంబర్‌లో 19 శాతం పెరిగిన ఇళ్ల ధరలు



దేశవ్యాప్తంగా ప్రధాన ఎనిమిది నగరాల్లో ఇళ్ల ధరలు గణనీయంగా పెరిగాయి. అధిక డిమాండ్ కారణంగా ఈ ఏడాది జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో ధరలు 7-19 శాతం పెరిగినట్టు కన్సల్టెంట్ సంస్థ ప్రాప్‌టైగర్ వెల్లడించింది. ఈ మేరకు బుధవారం టాప్-8 నగరాల్లో ధరల వివరాలను ప్రాప్‌టైగర్ విడుదల చేసింది. డేటా ప్రకారం, దేశ రాజధాని ప్రాంతం ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో ధరలు అత్యధికంగా 19 శాతం పెరిగాయి. లగ్జరీ ఆస్తులకు, మౌలిక సదుపాయాలకు గిరాకీ పెరగడం వల్ల అధికంగా ఉన్నాయి. ఈ సంవత్సరం జూలై-సెప్టెంబర్‌లో ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో గృహాల సగటు ధర చదరపు అడుగుకు రూ. 8,900కి పెరిగింది, గతేడాది ఇదే సమయంలో చదరపు అడుగుకు రూ. 7,479గా ఉంది. ఇక,, బెంగళూర్‌లో 15 శాతం, హైదరాబాద్‌లో 13 శాతంతో రెండంకెల స్థాయిలో ధరలు పుంజుకున్నాయి. బెంగళూరులో చదరపు అడుగు ధర రూ.7,713 నుంచి రూ.8,870కి, హైదరాబాద్‌లో ధరలు చదరపు అడుగుకు రూ.6,858 నుంచి రూ.7,750కి పెరిగాయి. వీటి తర్వాత అహ్మదాబాద్‌లో ధరలు 7.9 శాతం పెరిగి చదరపు అడుగుకు రూ.4,467 నుంచి రూ.4,820కి చేరుకున్నాయి. చెన్నైలో 9 శాతం పెరిగి చదరపు అడుగుకు రూ.6,581 నుంచి రూ.7,173కి చేరాయి. కోల్‌కతాలో ఇళ్ల ధరలు 8 శాతం పెరిగి చదరపు అడుగుకు రూ.5,611 నుంచి రూ.6,060కి, ముంబై మెట్రోపాలిటన్ ప్రాంతం (ఎంఎంఆర్) చదరపు అడుగుకు రూ.12,383 నుంచి రూ.13,250కి చేరుకుంది. ఇక, పూణేలో ఇళ్ల ధరలు 9 శాతం పెరిగి చదరపు అడుగుకు రూ.7,250కి చేరుకున్నాయి. గతేడాది ఇదే సమయంలో చదరపు అడుగుకు రూ. 6,651గా ఉన్నాయి.

# టాప్ బ్యాంకుల కంటే ఇందులోనే అధిక వడ్డీ



డబ్బులు ఇన్వెస్ట్ చేసేందుకు.. ఎన్నో ఆప్షన్లు ఉన్నాయి. ఇక్కడ దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ కోసం.. పోస్టాఫీస్ పథకాలు, స్టాక్ మార్కెట్లు, మ్యూచువల్ ఫండ్స్, బంగారం, రియల్ ఎస్టేట్ ఇలా చాలానే ఉన్నప్పటికీ.. ఇప్పటికీ సురక్షితమైన పెట్టుబడి సాధనంగా బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఉన్నాయి. వీటిని సురక్షిత, సంప్రదాయ పెట్టుబడి పథకాలుగా చెబుతుంటారు. ఇందులో ఎలాంటి రిస్క్ ఉండదు. నిర్దిష్ట వడ్డీ రేటుపై నిర్ణీత కాల వ్యవధికి రాబడి వస్తుంటుంది. ఎక్కువగా రిస్క్ కోరుకోని సీనియర్ సిటిజెన్లు ఈ ఎఫ్‌డీలో పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపిస్తుంటారని చెప్పొచ్చు. ఇక్కడ చాలా మంది తమ స్థోమతకు తగ్గట్లుగా డిపాజిట్లు చేస్తుంటారు. కనీసం వారం నుంచి గరిష్టంగా పదేళ్ల వరకు డిపాజిట్ చేయొచ్చు. వడ్డీ రేట్లు బ్యాంకుల్ని బట్టి మారుతుంటాయి. చాలా వరకు ప్రభుత్వ బ్యాంకుల కంటే ప్రైవేట్ బ్యాంకుల్లో వడ్డీ కాస్త అధికంగా ఉంటుంది. ఇంకా వీటి కంటే స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో మరింత వడ్డీ ఎక్కువగా వస్తుంది. ఇక కొంత కాలంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేట్లను తగ్గిస్తూ వస్తోంది. దీంతో బ్యాంకులు కూడా లోన్లపైన వడ్డీ రేట్లను తగ్గిస్తూ.. ఇదే సమయంలో ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను కూడా తగ్గిస్తూ వచ్చాయి. దిగ్గజ బ్యాంకుల్లో ఎస్బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ వంటివి కూడా తమ డిపాజిట్ వడ్డీ రేట్లను వరుసగా తగ్గించేశాయి. దీంతో వీటిల్లో రాబడి తగ్గిందని చెప్పొచ్చు. అయితే చాలా ప్రముఖ ప్రైవేట్, ప్రభుత్వ బ్యాంకుల కంటే స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లోనే వడ్డీ ఎక్కువగా ఉండగా.. వీటిల్లో రూ. 2 లక్షలు జమ చేస్తే మూడేళ్ల వ్యవధికి (మెచ్యూరిటీకి) ఎంత వస్తుందో చూద్దాం. అన్నింటికి మించి ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 7.65 శాతం వడ్డీ ఆఫర్ చేస్తుండగా.. ఇక్కడ రూ. 2 లక్షలపై రూ. 51,050 వడ్డీ వస్తుంది. స్లైస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, జనా స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు 7.50 శాతం చొప్పున వడ్డీ అందిస్తుండగా.. ఇక్కడ రూ. 2 లక్షలపై రూ. 49,943 వస్తుంది. ప్రైవేట్ బ్యాంకుల్లో చూస్తే అత్యధికంగా ఆర్బీఎల్ బ్యాంక్ అందిస్తుంది. ఇక్కడ వడ్డీ రేటు 7.20 శాతంగా ఉంది. రూ. 2 లక్షలు జమ చేసిన వారికి ఇక్కడ రూ. 47,744 వస్తుంది. ఐసీఐసీఐ, యాక్సిస్ బ్యాంకుల్లో మూడేళ్ల డిపాజిట్‌పై 6.60 శాతంగా వడ్డీ రేటు ఉంది. దీంట్లో రూ. 2 లక్షలు జమ చేసిన వారికి రూ. 43,399 వస్తుంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో 6.45 శాతంగా వడ్డీ రేటు ఉంది. ఇక్కడ రూ. 2 లక్షలు జమ చేస్తే మెచ్యూరిటీకి రూ. 42,324 వడ్డీ వస్తుంది. ప్రభుత్వ బ్యాంకుల్లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అత్యధికంగా 6.60 శాతం వడ్డీ అందిస్తుంది. దీంతో 2 లక్షలపై రూ. 43,399 వడ్డీ వస్తుంది. ఎస్బీఐలో వడ్డీ రేటు 6.30 శాతంగానే ఉంది. ఇక్కడ 2 లక్షలు డిపాజిట్ చేసిన వారికి రూ. 41,253 వడ్డీ వస్తుంది.

## పెరుగుతున్న ప్రత్యక్ష నగదు బదిలీలు



దేశంలోని అనేక రాష్ట్రాలు సంక్షేమ పథకాల అమలు కోసం మహిళల బ్యాంక్ ఖాతాల్లో ప్రత్యక్ష నగదు బదిలీలు చేస్తున్నా యి. 2022-23లో కేవలం రెండు రాష్ట్రాలు మాత్రమే ఈ విధంగా నగదు బదిలీలు చేసేవి. ఇప్పుడు వాటి సంఖ్య 12కు చేరింది. ఈ ఏడాది మహిళల బ్యాంక్ ఖాతాల్లో రూ.1,68, 050 కోట్లు జమ చేయాలని ఆయా రాష్ట్రాలు భావిస్తున్నాయి. ఇది జీడీపీలో 0.5 శాతానికి సమానమని పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రిసెర్చ్ సంస్థ తెలిపింది. రెండు సంవత్సరాల క్రితం ఇది 0.2 శాతం కంటే తక్కువగానే ఉంది. కర్నాటకలో గృహలక్ష్మి కానివ్వండి, మధ్యప్రదేశ్‌లో లడ్లీ బెహనా కానివ్వండి, మహారాష్ట్రలో లడ్కీ బెహిన్ కానివ్వండి..బీహార్‌లో ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన కానివ్వండి పథకం పేరు ఏదైనా, పాలక పార్టీ ఏదైనా ఎన్నికలకు ముందు ఓటర్లను త్వరగా ప్రసన్నం చేసుకోవడానికి, తమ వైపు తిప్పుకోవడానికి నగదు బదిలీలను అస్త్రంగా ప్రయోగిస్తున్నారు. దీనివల్ల రాష్ట్ర ఖజానా గుల్ల అవుతున్నప్పటికీ లబ్ధిదారులు మాత్రం సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. బేషరతు నగదు బదిలీ పథకాల అమలులో జార?ండ్ మొదటి స్థానంలో ఉంది. వచ్చే ఏడాది ఎన్నికలు జరగాల్సిన అస్సాం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు ఈ పథకాలకు నిధుల కేటాయింపు పెంచాయి. గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సవరించిన అంచనాలతో పోలిస్తే అస్సాం ప్రభుత్వం కేటాయింపులను 31 శాతం, బెంగాల్ ప్రభుత్వం 15 శాతం పెంచేశాయి. జార?ండ్‌లో సీఎం మయాన్ సమ్మాన్ యోజన పథకం కింద ఇస్తున్న నెలసరి మొత్తాన్ని వెయ్యి రూపాయల నుంచి రెండున్నర వేల రూపాయలకు పెంచారు. ఖజానా ఖాళీ అవుతుండడంతో కొన్ని రాష్ట్రాలు నగదు బదిలీ పథకాలను అటకెక్కించాయి. కొన్నింటిలో కోత పెట్టాయి. ఉదాహరణకు మహారాష్ట్రలో సీఎం లడ్కీ బహిన్ యోజన కింద నెలకు ఇస్తున్న రూ.1,500లను రూ.500కు తగ్గించారు. తొలుత ఒడిషాలో రైతులకు అమలు చేసిన నగదు బదిలీ పథకం ఇప్పుడు దేశమంతటా క్రమేపీ విస్తరిస్తోంది. సబ్సిడీలు, వ్యవసాయ రుణాల మాఫీలు, నగదు బదిలీలపై ఇప్పటికే అన్ని రాష్ట్రాలకు ఆర్‌బీఐ హెచ్చరికలు జారీ చేసింది. నగదు బదిలీ పథకాలను అమలు చేస్తున్న 12 రాష్ట్రాలలో ఆరు రాష్ట్రాలకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ లోటు తప్పదని అంచనా. మిగులు రెవెన్యూ కలిగిన కర్నాటక, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు నగదు బదిలీ పథకాలను అమలు చేస్తూ లోటును ఎదుర్కొంటున్నాయి.

# అక్షర్, సుందర్ ధాటికి కుప్పకూలిన ఆస్ట్రేలియా.. పొట్టి సిరీస్ ఆధిక్యంలో టీమిండియా!




ఆస్ట్రేలియా పర్యటనలో వన్డే సిరీస్ కోల్పోయిన భారత జట్టు పొట్టి సిరీస్‌లో ముందంజ వేసింది. కీలకమైన నాలుగో టీ20లో సమిష్టి ప్రదర్శనతో ఆతిథ్య జట్టును చిత్తుగా ఓడించింది. శుభ్‌మన్ గిల్ (46) సాధికారిక ఇన్నింగ్స్‌కు అక్షర్ పటేల్(21 నాటౌట్ 2-20) ఆల్‌రౌండ్ షో తోడవ్వగా ఆసీస్‌ను 48 పరుగుల తేడాతో మట్టికరిపించింది. లక్ష్య ఛేదనలో ఆరంభం నుంచి తడబడిన కంగారూ టీమ్.. సుందర్ (3-3) విజృంభణతో 119కే ఆలౌటయ్యింది. భారీ విజయాన్ని అందుకున్న టీమిండియా ఐదు టీ20ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. పేస్, బౌన్సీ పిచ్‌లతో ప్రత్యర్థులను బోల్తా కొట్టించే ఆస్ట్రేలియాను స్పిన్ అస్త్రంతో దెబ్బకొట్టింది భారత జట్టు. సిరీస్‌లో కీలకమైన నాలుగో టీ20లో భారీ స్కోర్‌తో కంగారూలకు పరీక్ష పెట్టిన టీమిండియా.. ఆ తర్వాత బంతితో చెలరేగింది. టాపార్డర్ శుభారంభం ఇచ్చినా.. మిడిల్ ఓవర్లలో స్పిన్నర్లు అక్షర్ పటేల్(2-20), వాషింగ్టన్ సుందర్(3-3)లు తిప్పేయగా ఆతిథ్య జట్టు బ్యాటర్లు వరుసగా డగౌట్ చేరారు. పవర్ హిట్టర్ స్టోయినిస్(17)ను సుందర్ ఎల్బీగా వెనక్కి పంపగా ఆసీస్ ఓటమి ఖాయమైంది. భారత్ నిర్దేశించిన 168 పరుగుల భారీ ఛేదనలో ఆస్ట్రేలియాకు ఆదిలోనే అక్షర్ పటేల్ షాకిచ్చాడు. దంచికొడుతున్న డేంజరస్ ఓపెనర్ మాథ్యూ షార్ట్(25)ను ఎల్బీగా వెనక్కి పంపాడు. దాంతో.. పరుగులు వద్ద ఆతిథ్య జట్టు తొలి వికెట్ కోల్పోయింది. మొదట అంపైర్ నాటౌట్ ఇవ్వడంతో రివ్యూ తీసకొని టీమిండియా అతడి వికెట్ సాధించింది. ఆతర్వాత వచ్చిన జోష్ ఇంగ్లిస్(10) బుమ్రా ఓవర్లో రెండు బౌండరీలు బాదాడు. దాంతో.. పవర్ ప్లేలో వికెట్ నష్టానికి ఆసీస్ 48 పరుగులు చేసింది. ఆ తర్వాతి ఓవర్లోనే ఇంగ్లిస్ అక్షర్ పటేల్ ఓవర్లో బౌల్డ్ కాగా.. దూకుడుగా ఆడుతున్న కంగారూ కెప్టెన్ మిచెల్ మార్ష్(30)ను దూబే ఔట్ చేసి పెద్ద బ్రేకిచ్చాడు. అతడి ఓవర్లో పెద్ద షాట్ ఆడిన మార్ష్ బౌండరీ వద్ద అర్ష్‌దీప్ సూపర్ క్యాచ్‌తో పెవిలియన్ చేరాడు. 70కే మూడు వికెట్లు పడిన వేళ టిమ్ డేవిడ్(14), ఫిలిప్పే(10)లు జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. కానీ, వీరిద్దరూ స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగారు. డేంజర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్(2)ను వరుణ్ బౌల్డ్ చేసి మ్యాచ్‌ను టీమిండియా వైపు తిప్పాడు. సుందర్ ఒకే ఓవర్లో స్టోయినిస్(17)ను ఎల్బీగా.. బార్ట్‌లెట్‌ను రిటర్న్ క్యాచ్‌తో వెనక్కి పంపాడు. బుమ్రా ఒక వికెట్ తీయగా.. సుందర్ ఓవర్లో జంపా గిల్ చేతికి చిక్కగా కంగరూ టీమ్ 119కే ఆలౌటయ్యింది. 48 పరుగుల తేడాతో గెలుపొందిన భారత్ సిరీస్‌లో 2-1తో ముందంజ వేసింది.

### గిల్, అక్షర్ పోరాడగా..

టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన భారత జట్టు శుభారంభం లభించినా సద్వినియోగం చేసుకోలేదు. మిడిలార్డర్ చేతులెత్తేగా టీమిండియా నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి167 పరుగులు చేసింది. ఓపెనర్ అభిషేక్ శర్మ(28) స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగినా వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్(46) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఫామ్ లేమితో తంటాలు పడుతున్న గిల్.. ఎట్టకేలకు క్రీజులో నిలిచి జట్టును ఆదుకున్నాడు. మిడిలార్డర్‌లో శివం దూబే(22), కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(20)లు ఫర్వాలేదనిపించారు. ఆఖర్లో అక్షర్ పటేల్(21 నాటౌట్) ధనాధన్ ఆడడంతో టీమిండియా పోరాడగలిగే స్కోర్ చేయగలిగింది.

## చాప్‌మన్ ఊచకోత.. న్యూజిలాండ్ భారీ స్కోర్

ఆక్లాండ్ వేదికగా వెస్టిండీస్‌తో ఇవాళ (నవంబర్ 6) జరుగుతున్న రెండో టీ20లో న్యూజిలాండ్ ఆటగాడు మార్క్ చాప్‌మన్ చెలరేగిపోయాడు. కేవలం 28 బంతుల్లోనే 6 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో 78 పరుగులు చేశాడు. చాప్‌మన్ ధాటికి విండీస్ బౌలర్లు విలవిలలాపోయారు. నిర్ణీత 20 ఓవర్లలో ఆ జట్టు 5 వికెట్ల నష్టానికి 207 పరుగుల భారీ స్కోర్ చేసింది. న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో చాప్‌మన్‌తో పాటు టిమ్ రాబిన్సన్ (39 బంతుల్లో 25బీ 5 ఫోర్లు, సిక్స్) రాణించాడు. ఆఖర్లో డారిల్ మిచెల్ (14 బంతుల్లో 28 నాటౌట్‌బీ 2 ఫోర్లు, సిక్స్), మిచెల్ సాంట్నర్ (8 బంతుల్లో 18 నాటౌట్‌బీ 2 సిక్సర్లు) మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడారు. మిగతా ఆటగాళ్లలో డెవాన్ కాన్వే 16, రచిన్ రవీంద్ర 11, బ్రేస్‌వెల్ 5 పరుగులు చేశారు. విండీస్ బౌలర్లలో రోస్టన్ ఛేజ్ 2, మాథ్యూ ఫోర్డ్, జేసన్ హోల్డర్, రొమారియో షెపర్డ్ తలో వికెట్ తీశారు. జేడన్ సీల్స్ (4-0-61-0), అకీల్ హొసేన్‌కు (1-0-23-0) చాప్‌మన్ చుక్కలు చూపించాడు. ఫోర్డ్ (4-0-17-1), ఛేజ్ (4-0-33-2), హోల్డర్ (4-0-34-1) పొదుపుగా బౌలింగ్ చేశారు. కాగా, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా నిన్ననే జరిగిన తొలి మ్యాచ్‌లో వెస్టిండీస్ 7 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ కెప్టెన్ పోరాటం వృధా అయ్యింది. 165 పరుగుల ఛేదనలో సాంట్నర్ చెలరేగి ఆడినా (28 బంతుల్లో 55 నాటౌట్‌బీ 8 ఫోర్లు, 2 సిక్సర్లు) న్యూజిలాండ్ లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. అంతకుముందు విండీస్ ఇన్నింగ్స్‌లో షాయ్ హోప్ (53) అర్ధ సెంచరీతో రాణించాడు.

# స్పోర్ట్స్

## ఆర్సీబీకి స్వదేశీ కోచ్.. హ్యాపీగా ఉందన్న మంధాన!



మహిళల ప్రీమియర్ లీగ్ నాలుగో సీజన్ రిటెన్షన్ గడువు సమీపిస్తున్న వేళ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సంచలన నిర్ణయం తీసుకుంది. గత మూడు సీజన్లుగాకోచింగ్ ఇస్తున్న కాదని కొత్తగా ప్రధాన కోచ్‌ను నియమించుకుంది. తమిళనాడుకు చెందిన మలోలానన్ రంగరాజన్‌ను పగ్గాలు అప్పగించింది. ల్యూక్ విలియమ్స్ స్థానంలో అతడు బాధ్యతలు చేపట్టనున్నాడు. ఈ విషయాన్ని గురువారం ఫ్రాంచైజీ ఎక్స్ వేదికగా వెల్లడించింది. ఉన్నట్టుండి కొత్త కోచ్ నియామకంపై సందేహాలకు తావిచ్చింది. అయితే.. ఆస్ట్రేలియాకు చెందిన విలియమ్స్ మహిళల బిగ్‌బాష్ లీగ్‌లో అడిలైడ్ స్ట్రయికర్స్‌కు కోచింగ్ ఇస్తున్న అతడు డబ్ల్యూపీఎల్ నాలుగో సీజన్‌కు అందుబాటులో ఉండే అవకాశాలు లేవు. అందుకే రంగరాజన్‌ను ఎంపిక చేశామని ఆర్సీబీ యాజమాన్యం స్పష్టతనిచ్చింది. తమిళనాడు మాజీ క్రికెటర్ అయిన రంగరాజన్‌కు ఫ్రాంచైజీ క్రికెట్‌పై మంచి పట్టుంది. గత ఆరేళ్లలో ఆయన పలు జట్లకు కోచింగ్ ఇచ్చాడు. రెండేళ్లుగా మహిళల జట్టుకు అసిస్టెంట్ కోచ్‌గా వ్యవహరించాడు. ఆయన అనుభవం ఆర్సీబీకి ఉపయుక్తం కానుందని భావించిన యాజమాన్యం కొత్త కోచ్‌గా తీసుకుంది. రంగరాజన్‌ను కోచ్‌గా నియమించడం పట్ల బెంగళూరు కెప్టెన్ స్మృతి మంధాన సంతోషం వ్యక్తం చేసింది. 'రంగరాజన్‌తో నాకు మంచి అనుబంధం ఉంది. ఆయనతో క్రికెట్ గురించి చర్చించడాన్ని ఎంతో ఆస్వాదించేదాన్ని. గత మూడేళ్లుగా ఆయన మహిళా క్రికెటర్లపై ఆయన సానుకూల దృక్పథంతో ఉంటూ వస్తున్నాడు. అందుకే.. రంగరాజన్‌తో కలిసి పనిచేయడానికి ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా. ఆయన మార్గనిర్దేశనంలో ఆర్సీబీ గొప్పగా ఆడుతుందని నమ్ముతున్నా' అని మంధాన వెల్లడించింది. రెండో సీజన్‌లో ఆర్సీబీని విజేతగా నిలిపిన మంధాన టీ20ల్లో ఫ్రాంచైజీ కలను సాకారం చేసింది. అయితే.. మూడో సీజన్‌లో మాత్రం నిరాశపరిచిన బెంగళూరు నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది.




## పిల్లల కోసం ఆ మాత్రం చేయలేరా? ఆసక్తిగా సంతాన ప్రాప్తిరస్తు ట్రైలర్

విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తోన్న తాజా చిత్రం సంతాన ప్రాప్తిరస్తు  ఈ మూవీకి సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుత రోజుల్లో సంతానం కోసం యువత పడే పాట్లను ఇందులో చూపించనున్నారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ట్రైలర్ చూస్తే లవ్, పెళ్లి, పిల్లలు అనే కాన్సెప్ట్‌తో తెరకెక్కించినట్లు తెలుస్తోంది. చెప్పినమాట విననివాడే కొడుకు.. చెప్పినమాట విన్నట్లు నటించేవాళ్లే కూతురు.. అంతే పెద్దా తేడా లేదు... అనే డైలాగ్స్ నవ్వులు తెప్పిస్తున్నాయి. ప్రేమ పెళ్లి తర్వాత పిల్లల కోసం మన హీరో ఎన్ని కష్టాలు పడ్డారనేదే సంతాన ప్రాప్తిరస్తు. ఇంకెందుకు ఆలస్యం ట్రైలర్ చూసేయండి. ఈ చిత్రాన్ని పిల్లల దినోత్సవం కానుకగా నవంబర్ 14న రిలీజ్ చేస్తున్నారు. ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, అభినవ్ గోమటం, మురళీధర్ గౌడ్, జీవన్ కుమార్, తాగుబోతు రమేష్, రచ్చ రవి కీలక పాత్రలు పోషించారు.  ఈ సినిమాకు సునీల్ కశ్యప్ సంగీతమందించారు.


## అల్లు అర్జున్ లైనప్ చూస్తే షాక్ అవ్వాల్సిందే .. ఇక బన్నీ కెరీర్ నెక్స్ట్ లెవెల్‌కి



స్టైలిష్ స్టార్ నుండి ఐకాన్ స్టార్‌గా మారి నేషనల్ అవార్డ్ విన్నర్‌గా ఎదిగిన అల్లు అర్జున్ ఇప్పుడు ఇండియన్ సినిమా హిస్టరీలోనే అత్యంత హైప్ ఉన్న నటులలో ఒకరుగా నిలిచాడు. ప్రతి సినిమాలో తన స్టైల్, యాటిట్యూడ్, డైలాగ్ డెలివరీతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ వస్తున్నాడు.. పుష్ప: ది రైజ్ తర్వాత దేశవ్యాప్తంగా బన్నీ పేరు మార్మోగిపోతోంది. ఇప్పుడు ఆయన చేతిలో ఉన్న ప్రాజెక్టులు చూస్తే నిజంగా ఇండస్ట్రీ షాక్ అవుతోంది. ప్రస్తుతం బన్నీ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో నటించబోతున్నాడు. సన్ పిక్చర్స్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అట్లీ మాస్ కమర్షియల్ టచ్, బన్నీ ఎనర్జీ కలిస్తే అది దేశవ్యాప్తంగా హవా చేసే సినిమా అవుతుందనే నమ్మకం అభిమానుల్లో ఉంది. కేజీఎఫ్, సలార్ సినిమాలతో పాన్ ఇండియా స్థాయికి ఎదిగిన దర్శకుడు ప్రశాంత్ నీల్తో అల్లు అర్జున్ జట్టు కట్టబోతున్నాడని సమాచారం. రవణం అనే టైటిల్‌తో దిల్ రాజు మధ్యవర్తిత్వంలో ఈ ప్రాజెక్ట్ డిస్కషన్స్ స్టేజ్‌లో ఉన్నట్లు ఫిలిం నగర్ టాక్. ఈ కాంబినేషన్ వస్తే అది హై వోల్టేజ్ యాక్షన్ డ్రామాగా రూపుదిద్దుకుంటుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. మహేష్ బాబు ప్రాజెక్ట్ పూర్తి అయిన తర్వాత ఎస్.ఎస్. రాజమౌళి అల్లు అర్జున్‌తో సినిమా చేయనున్నాడనే వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. ‘పుష్ప’ రేంజ్‌లో యాక్షన్, రాజమౌళి మేకింగ్ కలిస్తే అది ఇండియన్ సినిమాకు కొత్త ప్రమాణాలు సెట్ చేసే మూవీ అవుతుందని అభిమానులు నమ్ముతున్నారు. బాలీవుడ్ మాస్టర్ ఫిల్మ్ మేకర్ సంజయ్ లీలా భన్సాలీతో కూడా బన్నీ స్క్రిప్ట్ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. పుష్ప తర్వాత వీరిద్దరూ టచ్‌లో ఉన్నారని, భన్సాలీ స్టైల్, అల్లు అర్జున్ స్క్రీన్ ప్రెజెన్స్ కలిస్తే అవార్డ్ రేంజ్ మూవీ అవుతుందని టాక్. ఇక మాస్ ఆడియన్స్‌ను ఉద్దేశించి బోయపాటి శ్రీను దర్శకత్వంలో సరైనోడు 2 రూపుదిద్దుకునే అవకాశముంది. బోయపాటి ఇప్పటికే బేసిక్ ఐడియా రెడీ చేసుకున్నారని, బన్నీ గ్రీన్ సిగ్నల్ కోసం ఎదురుచూస్తున్నారని సమాచారం. అలాగే కొరటాల శివ కూడా బన్నీ కోసం కొత్త స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. ఇంకా అధికారిక ప్రకటనలు వెలువడకపోయినా, అల్లు అర్జున్ ఈ లైనప్‌ను ఫైనల్ చేస్తే ఆయన స్థాయి పాన్ ఇండియా మాత్రమే కాదు , గ్లోబల్ స్టార్ స్థాయికి చేరుకోవడం ఖాయమని అభిమానులు అంటున్నారు.

## అన్‌లిమిటేడ్ ఫన్.. ఫంకీ రిలీజ్ ఎప్పుడంటే?

మాస్ కా దాస్‌గా పేరున్న టాలీవుడ్ హీరో విశ్వక్ సేన్ మాస్ చిత్రాలతో పాటు కామెడీ ఎంటర్‌టైనర్లతోనూ మెప్పించారు. ఈ ఏడాది లైలా అనే రొమాంటిక్ లవ్ స్టోరీతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. అయితే ఈ సినిమా అభిమానులను అంతగా మెప్పించలేకపోయింది. ప్రస్తుతం మరో ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నారు. జాతిరత్నాలు ఫేమ్ అనుదీప్ దర్శకత్వంలో వస్తోన్న మూవీ ఫంకీ ఇప్పటికే టీజర్ రిలీజ్ చేయగా ఆడియన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. ఈ చిత్రంలో కయాద్ లోహర్ హీరోయిన్‌గా కనిపించనుంది. తాజాగా ఈ మూవీ రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించారు. వచ్చే ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు తీసుకు రానున్నట్లు వెల్లడించారు. 2026 ఏప్రిల్ 3న సమ్మర్‌లో థియేటర్లలో ఫంకీ సందడి చేయనుందని తెలిపారు. ఈ మేరకు స్పెషల్ పోస్టర్‌ను పంచుకున్నారు. ఈ సినిమాను శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో వీకే నరేశ్, వీటీవీ గణేశ్ కీలక పాత్రలు పోషించారు. ఈ మూవీకి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు.







## ప్రభాస్ ‘స్పిరిట్’లో దగ్గుబాటి హీరో .. నెట్టింట హాట్ టాపిక్‌గా మారిన రూమర్!

టాలీవుడ్ నుంచి రాబోతున్న పాన్ ఇండియా మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్స్‌లో ఒకటి ‘స్పిరిట్’ చిత్రం ఒకటి. రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న ఈ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ‘అర్జున్ రెడ్డి’, ‘కబీర్ సింగ్’, ‘యానిమల్’ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో హ్యాట్రిక్ కొట్టిన సందీప్ ఇప్పుడు ప్రభాస్‌ను ఏ రీతిలో చూపించబోతున్నాడు? అనేది అభిమానుల్లోనే కాదు, మొత్తం సినీ వర్గాల్లోనూ ఎగ్జైట్మెంట్ క్రియేట్ చేస్తోంది. సమాచారం ప్రకారం, చిత్రం ప్రీ ప్రొడక్షన్ వర్క్ పూర్తయింది. ఇటీవల హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలు జరిపారు. ఈ నెల చివర్లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. నిర్మాతలు ఈ సినిమాను అత్యంత భారీ స్థాయిలో రూపొందించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా త్రిప్తి దిమ్రి నటిస్తుండగా, ప్రకాశ్ రాజ్, కాంచన కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అలాగే బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ విలన్‌గా నటిస్తున్నాడు. ఇక కొరియన్ నటుడు డాన్ లీ కూడా ఈ కథలో భాగమవుతున్నట్టు సమాచారం. సందీప్ సినిమాల్లో ప్రతినాయక పాత్రలకు ఎప్పటిలాగే ఈసారి కూడా భారీ ప్రాధాన్యం ఉండబోతుందని టాక్. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన మరో హాట్ రూమర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. టాలీవుడ్ వర్గాల సమాచారం ప్రకారం, దగ్గుబాటి కుటుంబానికి చెందిన హీరో అభిరామ్ ఈ సినిమాలో ఒక కీలక పాత్రలో నటిస్తున్నాడని ప్రచారం సాగుతోంది. తన పాత్రకు యారోగెన్సీ, ఓవర్ యాటిట్యూడ్, పవర్ఫుల్ ప్రెజెన్స్ ఉంటుందని ఫిల్మ్ సర్కిల్స్ చెబుతున్నాయి. అందుకు అనుగుణంగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా స్వయంగా అభిరామ్‌ను అప్రోచ్ చేశారని ఇండస్ట్రీ టాక్. అయితే ఈ వార్తపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన మాత్రం వెలువడలేదు. దగ్గుబాటి కుటుంబం నుంచి వెంకటేష్, రానా ఇప్పటికే విజయవంతమైన కెరీర్‌ను కొనసాగిస్తుండగా, అభిరామ్ మాత్రం తన మొదటి చిత్రం ‘అహింస’ (దర్శకుడు తేజ)తో పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. ఆ సినిమా విడుదలైపోయిందనే విషయం కూడా చాలా మందికి తెలియకపోవడం ఆయన కెరీర్ స్తబ్దతకు కారణమైంది. ఇలాంటి సమయంలో ‘స్పిరిట్’ లాంటి భారీ ప్రాజెక్ట్‌లో అవకాశం దక్కితే అది ఆయన కెరీర్‌లో గేమ్‌చేంజర్ అవుతుందనే అభిప్రాయం ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తోంది. సందీప్ వంగా సినిమాల్లో హీరో పాత్రల మాస్ ప్రెజెంటేషన్, ఎమోషనల్ డెప్త్, యాంటగనిస్ట్ పవర్ అన్నీ కలగలిపి ఉంటాయి. అందుకే ‘స్పిరిట్’లో ప్రభాస్‌ను కొత్త షేడ్‌లో చూడబోతున్నామనే టాక్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. ఇక అభిరామ్ రోల్ నిజమైతే, ఆ పాత్ర కూడా సినిమాలో ప్రధాన హైలైట్‌గా నిలిచే అవకాశం ఉంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.